# భారీగా మొక్కలు నాటాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ని రామవరం లో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం బయట మొక్కల ప్లాంటేషన్ చేయడానికి స్థలాన్ని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారంపరిశీలించారు. మాత శిశు ఆరోగ్య కేంద్రం బయట ఉన్నటువంటి 1.5 ఎకరాల కాళీ భూములు మొక్కలు నాటాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

2లో


సూర్య 18వ వసంతంలోకి...

www.suryaa.com






బుధవారం 1, జనవరి 2025 8 పేజీలు








# రాజకీయాల్లో ఓటమెరుగని కొల్లు పద్మ

- ఇంటి పేరునే ఎంపీటీసీగా మార్చుకొని ప్రజా సేవ
- ప్రజలకు సేవలందించడంలో ఆమెకు ఆమె సాటి
- హ్యాట్రిక్ ఎంపీటీసీ మహిళా శిరోమణి టైగర్ పద్మ
- రాజకీయాల్లో 25 ఏండ్లుగా తనకంటూ ఒక ముద్ర

లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) - అపురూపమైనదమ్మ ఆడజన్మ ఆ జన్మకు పరిపూర్ణత ఇల్లాలమ్మా అంటారు. ఒక మహిళగా ఇంటిని సవరించుకుంటూ రాజకీయాల్లో సైతం వెనుకంజ వేయకుండా ముందుకు సాగుతున్న ఎంపీటీసీ హ్యాట్రిక్ టైగర్ కొల్లు పద్మ. సాధారణ కార్యకర్తగా 1999 లో కాంగ్రెస్ పార్టీలో రాజకీయ రంగ ప్రవేశం చేసారు. కొల్లు పద్మ అనే పేరు తెలియని వారు ఉండరు అనడంలో అతిశయోక్తి లేదు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడంతో అనేక అవార్డులను కూడా ఆమె సొంత చేసుకున్నారు.ఎక్కడ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ ముందుండి ఆ కష్టం తీర్చే విధంగా చేస్తారు. ముఖ్యంగా మహిళలకు ఒక అక్కలాగ చెల్లి లాగా ఇంకా చెప్పాలంటే సొంత తోబుట్టువులాగ తోడుంటారు. ప్రతి ఇంట్లో ఒక ఆడబిడ్డలాగ వారి కష్టసుఖాలను పంచుకుంటూ లేదనకుండా చేతనైనంత సహాయం చేస్తారు.

4లో

## ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై
# కూనంనేని ఆగ్రహం



- వైద్యుల కొరతపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా
- విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- రామవరం మాతాశిశు ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- పట్టణంలోని రామవరం ఏరియా మాత శిశు ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అయన ఆస్పత్రి ని ఆకస్మికంగా సందర్శించారు. వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ల్యాబ్ మూసివేసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిబ్బంది కొరత ఉన్నప్పటికీ విధుల్లో ప్రస్తుతం వున్నా సిబ్బంది అందుబాటులో లేకుండా విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తుండటం సరైంది కాదన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. సరైన సేవలు అందకపోవడం వల్లే గత ఏడాది 400 కాన్పులకుగాను 150కి పడిపోయిందని, ఈ నిర్లక్ష్యం పేదలకు అన్యాయం చేయడమేనని అన్నారు.

2లో

## మైనార్టీ బాలికల పాఠశాలను సందర్శించిన
# అసిస్టెంట్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ



రఘునాథపాలెం (మేజర్ న్యూస్) : రఘునాథపాలెం మైనారిటీ బాలికలు - 1 పాఠశాలలో మృణాల్ శ్రేష్ఠ అసిస్టెంట్ కలెక్టర్ తన పర్యటనలో భాగంగా పాఠశాలను సందర్శించారు. కలెక్టర్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి ఎస్ ఎస్ సి బోర్డు పరీక్షలలో బాగా రాణించేందుకు విలువైన సూచనలు మార్గదర్శకాలు అందించారు. విద్యార్థులతో మమేకమవుతూ చాలా సంతోషంగా ఉండి తన చిన్ననాటి జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు.

2లో

## వేరువేరు ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాలు

ముగ్గురు తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం.



2లో

## ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన పెనుబల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.



2లో

## ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై కూనంనేని ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

16 మంది వైద్యులు ఉండాల్సిన ఆస్పత్రిలో కేవలం ఇద్దరు వైదులు మాత్రమే ఉండటంపై ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. రేడియాలజీ, ల్యాబ్ నిర్వహణ అతవ్యస్తంగా ఉందని, దీన్ని సరిచేయాల్సిన బాధ్యత జిల్లా వైద్యశాఖ అధికారులపై ఉందన్నారు. ఆస్పత్రి సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి, వైద్యశాఖ మంత్రికి నివేదిస్తామని తెలిపారు. కూనంనేని వెంట నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, లగడపాటి రమేష్, ఖయూమ్, తూముల శ్రీను తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్)- జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మంచి పంటలు పండి, పారిశ్రామికపరంగా, విద్యాపరంగా మరియు పర్యాటకంగా మంచి అభివృద్ధిని సాధించాలని కోరుకుంటున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందేవిధంగా కృషి చేస్తామని, అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి జిల్లా అధికారులు అందరూ కలిసి కొత్త ఉత్సాహంతో పని చేద్దామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## భారీగా మొక్కలు నాటాలి- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ ప్రదేశంలో భారీగా మొక్కలు నాటాలని అధికారులకు ఆదేశించారు. ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాన్ని మూడు భాగాలుగా విభజించి ఔషధ మొక్కలు, సుందరీకరణ మొక్కలు, భారీ వృక్షాలను నాటాలని అధికారులకు సూచించారు. మాతా శిశు కేంద్రానికి వచ్చే రోగులు మరియు ప్రజలకు నీడనిచ్చేలా మరియు ఆరోగ్య కేంద్రం అందంగా ఉండేలా సుందరీకరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వర్షం నీరు నిలవకుండా, నీరు భూమిలోకి ఇంకే విధంగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని, రానున్న వర్షాకాలంలోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషంజన్ స్వామి, మున్సిపల్ డి ఈ రవి కుమార్ , 8,9 వార్డు కౌన్సిలర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ బోర్డ్ నుండి డిప్యూటీ సెక్రటరీ సిహెచ్. యాదగిరి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసారు. కళాశాలలోని అన్ని రికార్డులను పరిశీలించి, అనంతరము అధ్యాపకుల తో, విద్యార్థులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అధ్యాపకులు, విద్యార్థులతో మమేకమై పాఠ్యాంశాలు బోధించడమే, కాకుండా వారి జీవితాలలో మార్పు తెచ్చే విధంగా, వారిలో నైతిక విలువలను, నైపుణ్యాలను పెంపొందించే విధంగా, విద్యార్థులను తయారు చేయాలని కోరారు. విద్యార్థులు రేపటి భవిష్యత్తుకు ,అనుగుణంగా పోటీ ప్రపంచంలో ముందుండాలని, ఉన్న వనరులను సద్వినియోగపరచుకొని, ఏదైనా సాధించాలనే తపనతో, చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హెచ్. వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ బి. సులోచన రాణి, అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి ,ముంతాజ్ ,అలీ శంకర్రావు, వేణుగోపాల్ ,శ్రీనివాసరావు, యాకూబ్, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, సంజీవరెడ్డి. అధ్యాపకేతర సిబ్బంది రవి, బుల్లారావు, రమేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కేరింతల మధ్య, రంగు, రంగుల ,రంగవల్లులు, బెలూన్ల తో మంగళవారం ముందస్తు నూతన ఆంగ్లసంవత్సరం వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. జ్యోతిరాణి తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశామన్నారు.

## మైనార్టీ బాలికల పాఠశాలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ





మొదటి పేజీ తరువాయి

విద్యార్థులు చాలా ప్రేరణ పొందారు . రాబోయే ఎస్.ఎస్.సి బోర్డు పరీక్షలలో 100 శాతం ఫలితాలను ఇస్తామని కలెక్టర్ కి హామీ ఇచ్చారు. కలెక్టర్ విద్యార్థుల విశాలమైన షెడ్యూల్ ను అధిగమించడానికి వారి వినోదం కోసం పియానో గిటార్ లను బహుమతిగా ఇచ్చారు. ఆటలు క్రీడలతో ఒత్తిడి స్థాయిలను అధిగమించడానికి కొన్ని ఇలాంటి కార్యకలాపాలు అవసరమన్నారు. అదేవిధంగా సిబ్బంది విద్యార్థులను అడిగి తెలుసుకుని ఈ విషయములో సంతృప్తి చెందారు. ప్రిన్సిపాల్ ఎం.జే. అరుణ కుమారి,టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ చేస్తున్న కృషిని అభినందించారు. సిబ్బందికి విద్యార్థులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేరువేరు ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో వేరువేరు ప్రదేశాల్లో జరిగిన మూడు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులకు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా ఒక వ్యక్తి స్వల్ప గాయాలయ్యాయి. రెండు బైక్లు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. లారీ సైకిల్ పై వెళుతున్న వ్యక్తిని ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. టిప్పర్ లారీ ట్రాక్టర్ ని ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే మంగళవారం సాయంత్రం పొలం కూలి పనులు చేసుకుని సైకిల్పై ఇంటికి తిరిగి వస్తున్న టేకులపల్లి గ్రామానికి చెందిన నల్లబోతుల శీను ని టేకులపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై ఖమ్మం వైపు వెళుతున్న లారీ ఎదురుగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గంగదేవి పాడు గ్రామానికి చెందిన బత్తిన వెంకటేశ్వర్లు, జడల శ్రీను పెనుబల్లి నుండి గంగదేవిపాడు గ్రామానికి బైక్ పై వెళుతుండగా తాళ్లపెంట గ్రామానికి చెందిన మీడియం అశోక్ తాళ్లపెంట నుండి వియ్యం బంజర్ వస్తుండగా గంగదేవి పాడు రోడ్డులో ఎదురుగా రెండు బైకులు ఢీకొనడంతో మీడియం అశోక్ కి, జడల కిరణ్ కి తీవ్ర గాయాలు కాగా బత్తిన వెంకటేశ్వర్లు కి స్వల్ప గాయాలు అయ్యాయి. బయ్యనగూడెం గ్రామం వద్ద రోడ్డుపై పడిపోయిన ధాన్యం బస్తాలను ట్రాక్టర్ పై లోడ్ చేస్తుండగా తిరువూరు వైపు వెళుతున్న టిప్పర్ ఢీకొట్టడంతో కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. టేకులపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ లో, గంగదేవి పాడు రోడ్డులో జరిగిన ప్రమాదంలో గాయబడిన వారిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మీడియం అశోక్ పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వియ్యం బంజర పోలీసులు రోడ్డు ప్రమాదన ఘటనలు పరిశీలించి విచారణ చేపట్టారు.

## ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి

పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన పరసా శ్రీలక్ష్మి (35) ఆర్థిక ఇబ్బందులతో మంగళవారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి అన్న పరసా వెంకటకృష్ణ వివిఎం బంజర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వియ్యం బంజర కే వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఉత్సాహంతో నూతన ఏడాదిని ప్రారంభించాలి

**జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ**





**కొత్తగూడెం అర్బన్ ,సూర్య(మేజర్ న్యూస్)-** గడచిన ఏడాది జ్ఞాపకాలను నెమర వేసుకుంటూ.. గతేడాదిలో జరిగిన చేదు తీపి జ్ఞాపకాలను సరిచూసుకుంటూ.. రెట్టించిన ఉత్సాహంతో నూతన సంవత్సరాన్ని ప్రారంభించాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న నూతన సంవత్సరంలో పోలీస్, రెవెన్యూ, మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, కార్మికులు, కర్షకులు, రైతులు, మహిళలు, యువతీ యువకులు, విద్యార్థులు, సింగరేణి కార్మికులు, అధికారులు వారు వారు ఎంచుకున్న రంగాల్లో ఎలాంటి ఒడిదుడుకులు, ఆటంకాలు ఎదురుకాకుండా దిగ్విజయంగా ముందుకు సాగాలని మనసారా ఆకాంక్షించారు. గడిచిన ఏడాది చేదు,తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రెట్టించిన ఉత్సాహంతో నూతన ఏడాదిని ప్రారంభించాలని వారు ఆకాంక్షించారు. నూతన సంవత్సరం 2025 అందరికీ మంచి జరగాలని అందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సకల సంపదలు చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో కుటుంబంతో న్యూఇయర్ వేడుకలు జరుపుకోవాలి

**కోనేరు సత్యనారాయణ(చిన్ని)**



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) -**ప్రశాంత వాతావరణంలో కుటుంబంతో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్య నారాయణ (చిన్ని) పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలందరికీ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో మీరు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరారు. రాబోయే కొత్త సంవత్సరంలో మీరు వేసే ప్రతి అడుగు చేసే ప్రతి పనిలో విజయం సాదించాలని ఆకాక్షించారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 1, జనవరి 2025

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారికి తప్పుడు సమాచారం ఇవ్వద్దు

### ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం వచ్చే అధికారికి ప్రజలు తప్పుడు సమాచారం ఇవ్వవద్దని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ కోరారు. పట్టణంలో నివాసం ఉండని కుటుంబాలను ఉన్నట్లుగా చూపి ఫోటోలు తీయించడం చేయకూడదని, బిల్డింగ్ ఉన్న యజమానులు ఏదో ఒక రేకుల షెడ్డు ముందుకు వెళ్లి ఫోటోలు దిగి సర్వే అధికారులను తికమొక పెట్టవద్దని హెచ్చరించారు. సొంత ఇల్లు ఉండి కూడా అద్దె ఇంట్లో నివసి స్తున్నామని సమాచారం ఇవ్వడం కూడా అధికారులను తప్పుతో పట్టించడమేనని అన్నారు. ఒకవేళ సర్వేకు వచ్చిన అధికారికి యజమానులు ఇచ్చే తప్పుడు సమాచారాన్ని నమోదు చేసినట్లయితే అధికారినే బాధ్యులుగా చేసి తగు చర్యలు తీసుకుంటామని శ్రీకాంత్ హెచ్చరించారు. కాబట్టి సర్వే అధికారులకు సహకరిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు నిజమైన లబ్ధిదారులకు ఎంపిక చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

## మృతుడి కుటుంబాన్ని ఓదార్చిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణ టిఆర్ఎస్ నాయకుడు యార్లగడ్డ శ్రీనివాసరావు తండ్రి యార్లగడ్డ సుబ్బారావు సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మృతుడి నివాసానికి వెళ్లి సుబ్బారావు పార్థివదేహానికి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ క్రమంలోనే కుటుంబ పెద్ద చనిపోవడం పట్ల కుటుంబం ధైర్యం కోల్పోకుండా ఉండాలని తెలిపారు. ఓదార్చిన వారిలో బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు యార్లగడ్డ బాబు, ఉద్యమ నాయకుడు గాజుబోయిన ఏసుబాబు, తదితరులు ఉన్నారు.

## సింగరేణి కార్మికుడు సుదర్శనం రంగనాథ్ రచయితగా రాణించడం అభినందనీయం -సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య



**ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్)–** సింగరేణి కార్మికుడు, కార్మికుల సహాయకుడు టీబీజీకేఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్. రంగనాథ్ రచయితగా రాణించడం, తను రాసిన "ప్రాణం తీసిన పైసలు" అనే బహుమతి పొందిన కథతోపాటు నైతికతను పెంపొందించే కథల సంపుటి పుస్తకాన్ని సింగరేణి లైబ్రరీకి అందించడం అభినందనీయమని సింగరేణి చీఫ్ జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య అన్నారు. మంగళవారం ఇల్లందు సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్యను సుదర్శనం రంగనాథ్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ టీబీజీకేఎస్ కలిసి తన కథల సంపుటి ప్రాణం తీసిన పైసలు అనే పుస్తకాన్ని సింగరేణి లైబ్రరీలో ఉంచడానికి వారికి అందించారు. ఈ సందర్భగా కృష్ణయ్య స్పందిస్తూ ఇల్లందు ఏరియా సింగరేణి కార్మికుడు రచయితగా రాణించడం తను రాసిన పుస్తకాన్ని సింగరేణి లైబ్రరీకి అందించడాన్ని అభినందించారు. నైతిక విలువలు పెంచే బహుమతి పొందిన కథలు పాఠకులకు దిశా నిర్దేశం చేస్తాయని పుస్తకము కర భూషణం అని, పుస్తకాలు మంచి స్నేహితులని అంటారని జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనం అవశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ పర్సనల్ మేనేజర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవ్సతర శుభాకాంక్షలు తెలిపిన పర్వతనేని వరప్రసాద్ విజయలక్ష్మి దంపతులు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ విజయలక్ష్మి దంపతులు మంగళవారం ఒక ప్రకటన ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలతో ఒక మంచి మార్పు రావాలని, ఆ మార్పు పదిమందికి ఉపయోగపడేలా పదిమంది ఆదర్శంగా తీసుకునేలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ నూతన సంవత్సర కార్యక్రమాన్ని ప్రజలందరూ ఎంతో సంతోషకరమైన వాతావరణంలో చాలా సంతోషంగా జరుపుకోవాలని, ప్రజలు తమ లక్ష్యాలను సాధించుకోవాల కోరారు. నూతన సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ నూతన ప్రణాళికలు రూపొందించుకుని విజయమార్గంలో పయనించాలని ప్రజలందరికి శుభాలు, సంతోషాలు నింపే సంవత్సరం కావాలని కోరారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అంకత ఉమా మహేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** నూతన సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంలో రైతులందరూ సంతోషంగా వారి కుటుంబాలతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని పామ్ ఆయిల్ రైతు సంఘం నాయకుడు, బిఆర్ఎస్ లీడర్ అంకత ఉమామహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామ్ ఆయిల్ ధర పెరిగి పంటలు కూడా ఆశాజనకంగా ఉన్నాయని దేశానికి వెన్నుముక అయినటువంటి రైతు సంతోషంగా ఉంటేనే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. రైతులందరూ పామాయిల్ సాగు తో పాటు అంతర్ పంటగా కోకోను సాగు చేయాలని రానున్న జనవరి ఫిబ్రవరి నెలలో కోకో గింజలు కిలోకి రూ 1వెయ్యి వచ్చే అవకాశం ఉందని ఈ దిశలో రైతులందరూ కోకో గింజలను స్టాక్ చేసి ధరలు పెరిగిన అనంతరం అమ్ముకుంటే మంచి లాభాలు పొందవచ్చునని అన్నారు. పామాయిల్ పంటపై దృష్టి సారించి రైతులందరూ అధిక ఆదాయం పొందవాలని ఆయన ఆశ బాగా వ్యక్తం చేశారు.

## హమాలీ ఐఎన్ టియుసి కార్మికుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ సంతాప సభ





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణంలోని అంబజార్ పాత మనీ పాన్ షాప్ వద్ద ఉదయం మంగళవారం మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ సంతాప సభ జరిగినది. ఈ కార్యక్రమంలో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ పాల్గొని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడాడు. మన్మోహన్ సింగ్ విధేయుడు మంచివాడు యోగ్యత కలిగిన వారు ఆర్థిక సంస్కర్త కాంగ్రెస్ పార్టీ కోసం సోనియా గాంధీ మాట జవ దాటకుండా కష్టపడి పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడుతున్న సమయంలో ఉద్యమకారులకు కాంగ్రెస్ నాయకులకు అండగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చేందుకు సోనియా గాంధీకి అన్ని విధాలుగ అండగా ఉండి తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన మంత్రిగా ఆయన సహాయం చేశారని ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. సమాచార హక్కు, ఉపాధి పథకం, మరెన్నో ప్రఖ్యాతిగాంచిన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ కె దక్కుతుందన్నారు. మన్మోహన్ సింగ్ జీవితం భావితరానికి స్ఫూర్తినిస్తుందన్నారు. అంతులేని లేమితో జీవితమే పోరాటంగా మారిన స్థితి నుంచి కూడా అత్యున్నత విజయశికరాలను అధిరోహించ వచ్చనడానికి మన్మోహన్ సింగ్ జీవితము ఒక ఉదాహరణగా భావితరాలకు స్ఫూర్తిని ఇస్తుందన్నారు. మన్మోహన్ సింగ్ జీవితాన్ని ఆయన ఆశయాలను యువతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కాంగ్రెస్ పార్టీని తీసుకెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి, ఐజక్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవి భద్రం, గణేష్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బోగా నందకిషోర్, శ్రీను. వచ్చా వెంకన్న, ఎల్ కృష్ణ,ఐ ఎన్ టి యు సి ఇమామ్, మహబూబ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పత్రి శ్రీనివాస్,పందిర్ల వెంకన్న, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కమల్ కోరి సాతిల్ల గిరి, మహిళ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, హమాలీలు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జిసిసి ,సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె

### సిఐటియూ కార్యదర్శి ఎ.జె.రమేష్




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** గత మూడు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం తరఫున సివిల్ సప్లై, జిసిసి ఉన్నతాధికారులు కార్మికులకు ఇచ్చే రేట్ల పెంపుదల,బొనస్ పెంపు,డ్రస్ స్టిచ్చింగ్ చార్జెస్ పెంపు, దసరా కి ఇచ్చే స్వీట్ బాక్స్ రేటు పెంపు ,ఈ మొత్తం పెంపుదలను ఏరియర్స్ రూపం లో ఇస్తామన్న తదితర అంశాలపై రాష్ట్ర జె. ఏ. సి.నాయకత్వం తో జరిగిన ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 1 వ తేదీ నుండి నిరవధిక సమ్మె కి వెళు తున్నట్లు సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ అన్నారు. పాల్వంచ లో సిఐటియూ కార్యాలయం లో జీసీసీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఎజె.రమేష్ మాట్లాడుతూ 2024 జనవరి లో చేయాల్సిన రేట్ల ఒప్పందాన్ని, పడే పడే యూనియన్ల వెంట పడితే ఆందోళనలు చేస్తే మాత్రమే పది నెలలు ఆలస్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం యూనియన్ లతో చర్చలు చేసిందని,ఈ చర్చల్లో పరస్పరం వచ్చిన ఒప్పందాలను జివో రూపం లో నేటి వరకు ఇవ్వలేదని,అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలకు నెల మొదటి వారం లోనే ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని సక్రమంగా అందిస్తూ ప్రజల కడుపులు నింపుతున్నారని,కానీ వీరు మాత్రం పస్తులు ఉంటున్నారని అన్నారు. జరిగిన ఒప్పందాన్ని అమలు చేయడానికి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. అనేక సంక్షేమ పథకాలకు,ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేయడానికి ప్రభుత్వం దగ్గర ఉన్న డబ్బు,కార్మికుల రేట్లకు ఇవ్వడానికి ఎందుకు లేవంటూన్నారని అన్నారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం పెరిగిన రేట్లను ఎరియర్స్ రూపంలో ఇస్తూ జివో ఇవ్వాలని,లేని యెడల జనవరి 1 వ తేదీ నుండి నిరవధిక సమ్మె లోకి వెళ్తామని,దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎ.జె.రమేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డా రవి కుమార్,పాల్వంచ పట్టణ సీఐటీయూ కన్వీనర్ కె.సత్య,జీసిసి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి, జీసీసీ, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు పాపారావు, సత్యం, ఐలయ్య, ప్రసాద్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## మద్యం తాగి డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికితే వాహనం సీజ్ జైలు శిక్ష..

### కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** నూతన సంవత్సర వేడుకలలో ఎవరైనా వాహనదారులు మద్యం సేవించి వాహనం ఎక్కి రోడ్డుపైకి వస్తే జరిమానా పడడంతో పాటు కటకటాల పాలవుతారని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ హెచ్చరించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని వివిధ కూడళ్ళలో డిసెంబర్ 31వ తేదీ నుంచి జనవరి1వ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. నూతన సంవ త్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తమ కోసం ఇంటి వద్ద భార్య, పిల్లలు తల్లితండ్రులు ఎదురుచూస్తూ ఉంటారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని వాహనదారులకు కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సూచించారు. కొత్తగూడెం పట్టణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రాజకీయాల్లో ఓటమెరుగని కొల్లు పద్మ




మొదటి పేజీ తరువాయి

ఆమెకు 2016 లో అప్పుడు ఎంపీగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా స్త్రీశక్తి అవార్డు ఇచ్చి అభినందించారు. ఇలా గౌరవ మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు అందరు ఆమెను అభినందించి ఇచ్చిన అవార్డులు ఆమె చేసిన సేవలకు విజయవాడలో తెలంగాణ ఆడబిడ్డ ను గౌరవించి తెలుగుదేశం నాయకులు పత్తిపాటి పుల్లారావు నన్నపునేని రాజేశ్వరిలు ఇంటర్నేషనల్ మహాత్మాగాంధీ అవార్డు ఇచ్చారు. బెస్ట్ ఎంపీటీసీ అవార్డు, సేవారత్న అవార్డు, మహిళా శిరోమణి అవార్డు, ఇంటర్నేషనల్ మథర్ థెరిస్సా అవార్డు, సావిత్రి బాయి పూలె అవార్డు, మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డు ఇలా ఎన్నో అవార్డులను ఆమె సొంతం చేసుకున్నారు. తనను నమ్ముకున్న ప్రజలను సొంత వారిలాగా వారికి ఏ కష్టం వచ్చినా నేనున్నాను అంటూ ముందుండి ఒక తోబుట్టువులాగ చూసుకుంటూ ఎంపీటీసీ అనే పేరు ఇంటి పేరు గా మార్చుకుని ప్రజల మన్ననలు పొంది ఓటమి ఎరుగని హ్యాట్రిక్ ఎంపీటీసీ మహిళా శిరోమణి టైగర్ కొల్లు పద్మ.



## రాజకీయ రంగ ప్రవేశం

రాజకీయ ప్రవేశం 1999 లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా చేరి 2000 సంవత్సరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా చేసారు. 2004 లో ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా 2005 లో ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ సంక్షేమ మహిళా అధ్యక్షురాలిగా 2006 నుండి ఇప్పటివరకు ఏకధాటిగా మూడుసార్లు శ్రీనగర్ పంచాయతీ ప్రజల దీవెనలతో ఎంపీటీసీ గా ఉన్నారు. ఎంపీటీసీ ల సంఘానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు గా 2007 లో ఎంతో మంది పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు ఎంతోమంది పేదవారికి ఫింక్షన్స్ దగ్గర ఉండి ఇంపించిన ఘనత ఆమెది. ఇప్పుడు కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా ఉన్నారు.



## సామాజిక సేవా

పండుగలు వచ్చినప్పుడు ఈ పండుగ ఆ పండుగ అని లేకుండా ప్రతి పండుగ కు ప్రజలకు ఏదో ఒక రూపంలో సామాజిక సేవా చేస్తుంటారు. వీరే కాకుండా వీరి ఇద్దరు కుమారులు సంపత్,సంతోష్, లు కూడా సామాజిక సేవ చేయడంలో ముందుంటారు. రంజాన్ పండుగ కి పేద ముస్లిం సోదరీమణులకు బట్టలు బియ్యం సేమ్యా పంచదార, క్రిస్మస్ పండుగ కి బట్టలు కేక్ లు నిత్యావసరాల సరుకులు, హిందువుల పండుగలకు బట్టలు బియ్యం బతుకమ్మ పండుగ కి పూలు ఇలా ఏదో ఒక రూపంలో సామాజిక సేవా చేశారు. తుఫాన్ వలన ఇందిరానగర్ లో మొత్తం ఇండ్లల్లో కి మనిషి లోతు నీల్లు వచ్చి అక్కడకు వెళ్ళడానికి మగవారు సైతం బయటపడుతుంటే తన ప్రజలు క్షేమమే తన క్షేమమని ఆడ పులిలాగ ప్రజల దగ్గరకు వెళ్లి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి స్వంత ఖర్చులతో భోజనం పెట్టించి నిత్యావసరాల సరుకులు పంపిణీ చేశారు. కరోనా వైరస్ టైం లో ఎవరు ఎటు పోతే నాకేంటి నేను బాగుంటే చాలు అని అనుకోకుండా ప్రతి నిత్యం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వలస కూలీలకు స్వయంగా తనే వంట చేసి ఆకుకూరల పప్పు కూరగాయల తో పాటు గుడ్డు తో ఒక అమ్మలాగ మంచి భోజనం ఒక్క రోజు కాదు రెండు రోజులు కాదు మూడు నెలల పాటు పెట్టారు. అలా పెట్టినందుకు ఉపాధి హామీ కూలీలకు మాస్క్ లు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినందుకు మారుమూల ప్రాంతాల్లో ఉన్న గొట్టె కోయలకు బట్టలు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేసినందుకు అప్పుడు కరోనా టైం లో ట్రైనింగ్ ఎస్పీ గా ఇప్పుడు ఎస్పీ గా ఉన్న రోహిత్ రాజు కొల్లు పద్మ ని ప్రత్యేకంగా అభినందించారు. వినాయక చవితి సందర్భంగా 120 మంది పేద వితంతువులకు ఒక్కొక్కరికి 25 కిలోల చొప్పున మంచి రైస్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఇలా ఆమె చేసిన సేవలు చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి.

## కుటుంబ నేపథ్యం



ఎంపీటీసీ కొల్లు పద్మ వారి భర్త కొల్లు కొండలరావు, కుమారులు కొల్లు సంపత్ కుమార్, సంతోష్ కుమార్. వారి సహాయంతో సొంత ఖర్చులతో సామజిక సేవ చేయడం గమనార్హం. అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల దగ్గర నుండి పిల్లలు పుట్టినాక అన్నప్రాసన,చిన్నారుల పుట్టినరోజు లు అక్షరాభ్యాసం ఇలా అన్నీ దగ్గర ఉండి జరిపిస్తారు. ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల లో చదివే చిన్నారులకు బుక్స్, బ్యాగ్స్, పంపిణీ చేస్తుంటారు. శ్రీనగర్ పంచాయతీ లో ఉన్న ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కి తన సొంత ఖర్చులతో పెయింటింగ్ ఏపించి, వాల్ బోర్డు గీయించారు. తనకు ఇది చేస్తే ఏమొస్తుంది.. అది చేస్తే ఏమొస్తుంది.. అని ఫలితం ఆశించకుండా సొంత ఖర్చులతో నర్సరీల నుండి ఎన్నో మొక్కలు తెచ్చి నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకొని సంరంక్షించారు. అందుకు ఆమెకు ఊహించని విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫస్ట్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆమెను అబినందించి వారి చేతుల మీదుగా హరితమిత్ర అవార్డు ఇచ్చారు. సింగరేణి సేవలు ఒక్క మున్సిపాలిటీ కే అంకితం అయ్యేవి కాని ఆమె సింగరేణి సేవలు పంచాయతీ కి కూడా వచ్చేలా చేసి సింగరేణి సేవ సమితి ద్వారా ఎంతో మందికి మహిళలకు ఉచితంగా టైలరింగ్, బ్యూటిషన్, మగ్గం,నేర్పించి వారికి ఏదో ఒక విధంగా జీవనోపాధిని కల్పించారు. రాజకీయాల్లో చేరి సామాన్యప్రజల్లో సేవలందించడంతో పాటు ప్రభుత్వాలు ప్రకటించిన సంక్షేమ పథకాలు అందేలా చేస్తూ అభివృద్ధి పనులు శర వేగంగా నిర్వహింపజేసి ప్రజల్లో తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నారు కొల్లు పద్మ. ఒక మహిళా అయినప్పటికీ ఎంపీటీసీ గా మూడు దఫాలుగా వరుసగా గెలుస్తూ పురుషులతో సమానంగా తనదైన శైలిలో పని చేస్తూ ప్రజలతో భేష్ అనిపించుకుంటూ ముందుకు వెళుతున్నారు.





## ఇల్లందు ఏరియా సర్వే అధికారి బాలాజీ నాయుడుకు ఘన సన్మానం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస)–** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా లో పని చేసి ఉద్యోగ విరమణ పొందుతున్న డి.జి.యం (సర్వే) బాలాజీ నాయుడును ఇల్లందు ఏరియా జి.యం. కృష్ణయ్య, ఇతర ఉన్నతాధికారులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జి.యం. మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థ లో వివిధ హోదాలలో పనిచేశారని వారు చేసిన సేవలు మరువలేనివని అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కృష్ణయ్య కోరుకున్నారు. అనంతరం జి.యం ఆఫీస్ అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జి. బొల్లం వెంకటేశ్వర్లు, అధికారులసంఘం నుండి శ్రీనివాస్ ,గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘం పిట్ కార్యదర్శి జి.యాదగిరి, ఇతర జి.యం.ఆఫీసు అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా ప్రజాలకు రాష్ట్ర మైనారిటీ నాయకులు, ఉర్దూఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశంలో జీవించే ప్రతి ఒక్కరు కుల మతాలకతీతంగా కలిసిమెలిసి ఐక్యంగా ఉండాలని, మీరు కోరుకున్న ప్రతి కల ఈ 2025 సంవత్సరంలో నెరవేరాలని ప్రతి ఒక్కరూ స్నేహభావంతో భారతీయులుగా మెలగాలని అయన కోరారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి పై భగవంతుడి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని మనలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని భగవంతుడు ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, విజయం, స్నేహం, ప్రేమ, శాంతి, సంతోషం మరియు అందరి జీవితంలో కొత్త వెలుగులు తీసుకురావాలని అంతులేని ఆనందం శ్రేయస్సు ఆరోగ్యం సంపాదనలతో వర్ధిల్లాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు పత్రికలు

### నేటి దినపత్రిక సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచంలో జరుగుతున్న ప్రతి సమాచారాన్ని ప్రజలు చేరవేసేది పత్రికలు,వార్తా ఛానల్లు, అలాగే సమాజంలో జరుగుతున్న అన్యాయాలను తమ ప్రాణాలకు తెగించి విలేకరులు వార్తలను సేకరిస్తు సమాజంలోని అంశాలపై ప్రతి ఒక్కరికి చైతన్యం కల్పిస్తున్నారని చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం నేటి సూర్య దినపత్రిక నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అశ్వరావుపేట నియోజకవర్గం సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీసి ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న సూర్య దినపత్రిక ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తోందని అన్నారు. పత్రికా విలేకరులు అందరికీ సేవ చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నారని. అలాగే నియోజకవర్గంలో ఉన్న సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ కథనాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, నాయకులు సారేపల్లి శేఖర్, కీసరి కిరణ్ రెడ్డి, శంకర్ శంకర్, బుంగ శీను, ఎస్ కే అన్వర్, ఎస్ కే ఇమ్రాన్, ఎస్ కే వసీం, కడియాల పుల్లయ్య, చాపలమడుగు లక్ష్మణ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా ప్రజలకు, కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవంత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో గడపాలని, కులమతాలకతీతంగా ప్రజలు కలిసిమెలిసి జీవించి సమాజంలో శాంతిని నెలకొల్పే విధంగా నడుచుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసేదిలేదని, ప్రభుత్వంతో కోట్లాది నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు కావాల్సిన మౌలికవసతుల కల్పనకు నిరంతరం కృషి జరుగుతుందని తెలిపారు.



## 2025 నూతన సంవత్సరానికి స్వాగతం..మండల పాస్టర్స్ టౌన్ ఫెలోషిప్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్31)మండల పాస్టర్ ఫెలోషి ఫాదర్స్ బుదవారం ఒక సమావేశంలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు .2024సంవత్సరానికి బాయ్ బాయ్ చెప్పి, మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.సింగరేణి మండల పాస్టర్స్ టౌన్ ఫెలోషిప్ హిందు,ముస్లిం క్రిస్టియన్ ప్రజలందరు కలిసిమెలిసి సహోదర భావాన్ని కలిగి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. 2025 నూతన సంవత్సరంలో అష్టైశ్వర్యాలు ఆరోగ్యంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ ముందుకు సాగాలని పీటర్ సైమన్(బట్టు శ్రీనివాసరావు)అన్నారు.టౌన్ ఫెలోషిప్ వ్యవస్థాపకులు పాస్టర్స్ యనగంటి షాలేము రాజు,బట్టు సైమన్ పీటర్ (శ్రీనివాస్)అధ్యక్షులు గాడ్సన్ జాషువ,ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు,సెక్రెటరీ ఆదెర్ల స్టీఫేన్ పాల్ (ఉపేందర్) జాషువా,దానియేలు నెహెమ్య,రత్నం,పేతురు,ఎఫ్రాప్, పాల్,నోవహు, జాన్సన్ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతుండగా రాబోయే సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ చిన్నారులు ఆట, పాటలతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఆనందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ఇంకా కొత్త విషయాలు తెలుసుకోవాలని, మంచి అలవాట్లు అలవర్చుకుని, అవధులులేని ఉత్సాహంతో ముందుకు సాగాలని, మీ తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి వారిని సంతోషపరిచే విధంగా ఉండాలని తెలియజేశారు. గత సంవత్సరం అనుభవాల స్ఫూర్తితో, ఈ సంవత్సరం మరెన్నో విజయాలను సాధించి, మీరు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నానని విద్యార్థులకు సందేశాన్నిస్తూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ, గత సంవత్సరంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాలని, గత సంవత్సరంలో నేర్చుకోలేని మంచి సంగతులను కొత్త సంవత్సరంలో నేర్చుకొని ముందుకు సాగాలని, మీ కలలన్ని నెరవేరాలని, కొత్త లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలియజేస్తు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి చిన్నారులకు పంచారు. హాపీ న్యూ ఇయర్, గుడ్ బై ఓల్డ్ ఇయర్ అంటూ నినాదాలతో పాఠశాల ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్గుల పోటీలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**

సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు 'బాపు బొమ్మలు' ముత్యాల ముగ్గులు పోటీలు కళాశాల లెవెల్ లో నిర్వహించడం జరిగింది. ఈపోటీలలో విద్యార్థినీలు పాల్గొన్నారు. విద్యార్థినీలచే రంగవల్లులో ముగ్గుల పోటీలు నిర్వహించినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:వూటుకూరి .శేషారత న్నకుమారి మాట్లాడుతూ తమ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా తమ కళాశాలను ఎంపిక చేసుకొని ఈనాడు టీం వారు తమ కళాశాలకు విచ్చేసి ఇటువంటి పోటీలు నిర్వహించడం మాకు చాలా సంతోషదాయకంగా ఉందని చెప్పారు. ఈ పోటీలను ఈనాడు వారి ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో తమ నైపుణ్యం ప్రదర్శించడంతోపాటు ఎంతో ఆసక్తికరమైన ముగ్గులను రంగులతో అలంకరించడం జరిగింది. ఈ పోటీలను ఈనాడు టీం వారి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ పోటీలకు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి, తృతీయ బహు మతులను



ఎంపిక చేయటం జరిగింది. ఈ బహుమతుల ప్రధానోత్సవంలో ప్రథమ బహుమతి కే . దీప నివేదిక , ద్వితీయ బహుమతి సీ హేచ్ అమృత వాగ్దేవి, తృతీయ బహుమతి ఎస్ . శ్రీజా గెలుచుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ,కరెస్పాండంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు బాపు బొమ్మలు ముత్యాల ముగ్గులు పోటీలు కళాశాల లెవెల్ లో నిర్వహించడం జరిగిందని అన్నారు. కళాశాల అన్నిఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు ,సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పదవీ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం

**–ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక జే.వి.ఆర్ ఓసి లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ మంగళవారం రోజున పదవి విరమణ చేయుచున్న పిట్ట నారాయణ ( సెక్యూరిటీ గార్డ్ ) , సత్యనారాయణ ( సెక్యూరిటీ గార్డ్ ) , ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్ట నారాయణ , సత్యనారాయణ లు భారత సైనిక దళం ( డిఫెన్స్ ) లో సుమారు 20 సంవత్సరాలు కీలక విభాగాలలో విధులు నిర్వహించి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని సింగరేణిలో గత 16 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో సెక్యూరిటీ గార్డ్ గా నియామకమై సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడుతూ రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయతీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు పిట్టా నారాయణ , సత్యనారాయణ లు అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , బ్రాంచ్ నాయకులు కాసర్ల సమ్మయ్య , ప్రసన్న , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , కనకయ్య నాయకులు తిరుమలరావు , కిషన్ రావు , చాంద్ , మురళి , రషీద్ , బాలకృష్ణ , వెంకటేశ్వర్లు , పొట్టి కిరణ్ , కేతనేని శ్రీనివాస్ , రాము , రమేష్ , మోహన్ , కట్ట కృష్ణ , యాకూబ్ షరీఫ్ , రమేష్ , రాజేందర్ , నాగేందర్ ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలా "కాంగ్రెస్ కమిటీలా

**– నున్నా నాగేశ్వరరావు , సీపీఎం జిల్లా కార్యదర్శి**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో వేస్తున్న కమిటీలు కాంగ్రెస్ కమిటీల మాదిరిగా వున్నాయని అన్ని పార్టీల నేతల ప్రమేయం తో నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి చురకలు వేశారు.మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు అధ్యక్షతన జరిగిన సీపీఎం డివిజన్ కమిటి సమావేశంలో పాల్గొన్న నున్నా మాట్లాడుతూ 2025 సంక్రాంతి నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేకుంటే సీపీఎం అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.కేంద్రంలో పాలిస్తున్న ప్రభుత్వం ఎన్నికల సంఘం స్వేచ్ఛను హరిస్తూ కాలం గడపాలని చూస్తుందని బీజేపీ కు బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్,జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు,జాజిరి శ్రీనివాసరావు,పట్టణ కార్యదర్శి కొలిపోగు సర్వేశ్వరరావు,డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి,పెనుబల్లి, సత్తుపల్లి,తల్లాడ మండలాల కార్యదర్శులు గాయం తిరుపతిరావు,జాజిరి జ్యోతి, అయినాల రామలింగేశ్వరరావు,తన్నీరు కృష్ణార్జునరావు,రావుల రాజబాబు,పాకలపాటి ఝాన్సీ,మిట్టపల్లి నాగమణి,నల్లమోతు మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ(ఎం) పార్టీ సానుభూతిపరులు పూర్ణకంటి దేవయ్య మృతి

**–.. నివాళులు అర్పించిన పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**వైరాసూర్యమేజర్ న్యూస్:–**



వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ సానుభూతి పరులు పూర్ణకంటి దేవయ్య (92) వయోబారంతో మరణించారు. మృతునికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మంగళవారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు పూర్ణకంటి దేవయ్య భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ జండాను కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు సీనియర్ నాయకులు మల్లెంపాటి రామారావు, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, మల్లెంపాటి వీరభద్రరావు, మల్లెంపాటి ప్రసాదరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, గుమ్మా నరసింహారావు, నాయకులు ఇమ్మడి సుధీర్, దెవబత్తిని నరసింహారావు, పాపగంటి రాంబాబు, కిన్నెర మోతీ, పల్లెబోయిన కృష్ణ, బొడ్డు కృష్ణ నివాళులు అర్పించారు.

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటిన విద్యార్థులు

**ఖమ్మం, సూర్య(మేజర్ న్యూస్)**

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి బుక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్ సహకారంతో ఎక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం లో భాగం గా ఖమ్మం రూరల్ మండలం నందు గల దరిపల్లి అనంతరాములు కళాశాలలో, కొణిజర్ల మండలంలో బోనకల్లు మండలాల్లో మొక్కలు నాటించడం జరిగింది. ఇందుకు సహకరిచినందుకు ధరిపల్లి అంతరాములు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కిరణ్ కి నెహ్రు యువ కేంద్ర వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



## పోటీ పరీక్షల శిక్షణకు మైనార్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

**-జనవరి 10 లోపు దరఖాస్తులు అందజేయాలి**

**-జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్ష లైన గ్రూప్ -1 ప్రిలిమ్స్, గ్రూప్-2, గ్రూప్ -3, గ్రూప్-4 పరీక్షల కోసం కేంద్ర ప్రభుత్వ స్టాప్ సెలెక్షన్ కమిషన్,రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు , బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్ధులకు ఉచిత శిక్షణను అందించను న్నట్టు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటన తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ అందించడం జరుగుతుందని,ఆఫ్ లైన్ ద్వారా డిగ్రీ పూర్తి చేసుకున్న మైనారిటీ అభ్యర్ధుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి ఉచిత శిక్షణ 4 నెలలు ఇవ్వబడుతుందని తెలిపారు.అర్హత , ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు బౌద్ధులు, జైనులు, పార్సికులు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం,కుల ధృవీకరణ పత్రం, డిగ్రీ మార్క్స్ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (2) వి.వెంకటాయపాలెం లోని నూతన కలెక్టర్ ఆఫీసు భవన సముదాయములోని రెండవ అంతస్థు ఎస్-29 లోగల జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి కార్యాలయములో జనవరి 10వ తేదీ లోపు సమర్పించాలని,ఇతర వివరాల కొరకు మొబైల్ నెం: 9704003002 ను సంప్రదించవచ్చునని తెలిపారు.

## రైతు ఆత్మహత్యా ప్రయత్నం పై తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**- మరియు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య**



**సూర్య (మేజర్ న్యూస్):** సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామ పంచాయితీలో బిఆర్ ఎస్ పార్టీకి చెందిన రైతు కనుమతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి చెందిన సొంత స్థలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దౌర్జన్యంగా పోలీసు సహకారంతో అక్రమంగా సిసి రోడ్డు నిర్మాణం చేయడాన్ని తట్టుకోలేక శ్రీనివాసరెడ్డి పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయడం జరిగింది. గతంలో శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ అధికారులకు పలు సందర్భాలలో ఈ సమస్యపై విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడంతో, తన ఆత్మహత్యతోనైనా తన కుటుంబానికి న్యాయం జరుగుతుందని భావించి నిన్న (సోమవారం) ఉదయం ఆత్మహత్య యత్నానికి పాల్పడడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు %ఆ% ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం పోలీసు కమిషనర్ గారిని కలిసి శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్య సంఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే చర్య తీసుకోవాలని మరియు వారి కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్య ప్రయత్నం అనంతరం వారి భార్యను అక్రమంగా పోలీసు కస్టడీలో ఉంచిన సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ విచారణ చేసి శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.అనంతరం ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న శ్రీనివాస్ రెడ్డిని వారు పరామర్శించడం జరిగింది.

## మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**






మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సాధ్యమేనని పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు పిలుపునిచ్చారు.స్కోప్ ఆర్డి మై చాయిసేస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాలడుగు లో గల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి ఆ నిరంతరం కృషి చేస్తు దని తెలిపారుబాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వనియోగించాలని హేతువు పలికారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు. స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత జిల్లా న్యాయ సేవ అధికార పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మనియేల్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తలారి వెంకటేశ్వరరావు 12వ వర్ధంతి

**- మరణించినా ప్రజల హృదయాల్లో నిలిచి ఉండేది కమ్యూనిస్టులే, - సిపిఐ నేతలు**

**మధిర,సూర్య మేజర్ న్యూస్:**



నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అజరామరమైన పోరాటాలు సాగించి అమరులైన కమ్యూనిస్టులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,చావా మురళీకృష్ణ, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు అన్నారు.మంగళవారం మండల పరిధి దెందుకూరు గ్రామంలో అమరజీవి కామ్రేడ్ తలారి వెంకటేశ్వరరావు 12 వర్ధంతిని ఆయన స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు.ముందుగా స్మారక స్థూపం వద్ద పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు జెండాను ఆవిష్కరించారు .అనంతరం శిలివేరు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ, స్వతంత్ర పోరాటం నుంచి పురుడు పోసుకున్న సిపిఐపెత్తందారుల కబంధహస్తాల్లో నలుగుతూ పెట్టుబడి దారుల కుట్రలకు బలవుతున్న నిర్భాగ్యుల వెంట ఎప్పుడు ఎర్రజెండా ఉంటుందని కార్మిక శ్రామిక హక్కుల సాధన కోసం నిరంతరం పని చేస్తూ 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ చాలామంది యోధుల్ని కోల్పోవడం దురదృష్టకరమని అందులో తలారి వెంకటేశ్వరరావు ఒకరని ఆవేదన వ్యక్తం చేశారు.తలారి వెంకటేశ్వరరావు మధిర మండలం దెందుకూరు గ్రామంలో జన్మించి మొదటి నుండి ఆయన తుది శ్వాస వరకు కమ్యూనిస్టుగానే జీవించారని ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం వెంకటేశ్వరరావు చేసిన కృషి మరవలేనిది అన్నారు.తలారి మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ రోజుల్లో ఆయనతో కలిసి అనేక రాష్ట్రస్థాయి ఉద్యమాల్లో పాల్గొన్నామని పేదల కోసం ఖమ్మం మహబూబాద్ జిల్లాలో వెంకటేశ్వరరావు చేసిన కృషి అజరామరమైంది అని కొనియాడారు.ఆయన సేవలకు గుర్తుగా మహబూబాద్ లో తలారి వెంకటేశ్వరరావు నగర్ గా ఆయన పేరు పెట్టడం అభినందనీయమన్నారు.వారి వారసులుగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలు పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.తలారి 12వ వర్ధంతి సందంఘంగా వారు తలారి స్మారక స్థూపం వద్ద ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మధిర పట్టణ సహకార కార్యదర్శి మంగళగిరి రామాంజనేయం,తలారి రమేష్,అన్నవరపు సత్యనారాయణ,జల్లా బ్రహ్మం,రంగు నాగ కృష్ణ,బుల్లి రావు,నరసింహారావు, తలారి ఏడుకొండలు,తలారి వెంకటేశ్వర్లు(రైల్వే)తలారి నాగేంద్రమ్మ,తలారి దయామని,తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్లో విద్యార్థులకు నాసా కిట్ల పంపిణీ

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 31 ఖమ్మం నగరం స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జమ్మిబండ బ్రాంచ్ లో విద్యార్థులను ప్రోత్సహించడానికి మరియు వారిలో ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికితీయడానికి నాసా కాంటెస్ట్లో పాల్గొన్న విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ నర్సింగ్ శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ డిస్టిక్ కన్వీనర్ (అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఫిజిక్స్), ఏజీఎం రాంకీ పిల్లలకు కిట్ల పంపిణీ చేశారు. ఈ నాసా కాంటెస్ట్ అంతరిక్షంలో ఎలా జీవించాలి అనే అంశంపై ఈ సంవత్సరం థీమ్ తో వినూత్న ప్రాజెక్టుపై పని చేయడానికి విద్యార్థులను ప్రోత్సహిస్తుంది. నారాయణ విద్యాసంస్థలు నిరంతరంగా ఈ నాసా కాంటెస్ట్ ను కొనసాగిస్తూ విజయాలను చవిచూస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను డాక్టర్ నర్సింగు శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రాంకీ తో పాటు ప్రిన్సిపాల్ రేఖ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నరసింహారావు, నాసా స్కూల్ ఇంచార్జ్ అపర్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## –జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి






**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.కళావతి భాయ్ అన్నారు. మంగళవారంకలెక్టరేట్ లోని ఐ డి ఓ సి లో గల సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కు రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.కళావతిభాయ్ మాట్లాడుతూ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఏం ఎల్ హెచ్ పి) ల సర్వీసులు ఎంతో అమూల్యమైనవని ప్రతి విలేజ్ లో వారి సర్వీస్ విధిగా ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు. ప్రతి ఒక్క గర్భిణీ, చిన్న పిల్లల్ని ప్రతి ఒక్కరిని కూడా చూడాలని ఓపి ఎంటర్ చేయాలని వారికి సంబంధించిన రికార్డ్స్ కూడా మెన్ టైన్ చేయాలని అలాగే మెడిసిన్స్ ని వారికి సంబంధించిన రాకులలో మెయింటెన్ చేస్తూ మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ అండ్ ఎక్స్పైరీ డేట్ తప్పనిసరి గుర్తించి స్లిప్పులు అరేంజ్ చేసి ఆ రాకులో సంబంధించి ఉంచాలని అన్ని ఫార్మేట్స్ ని రికార్డ్స్ విధిగా నిర్వహించాలన్నారు . ప్రతి ఒక్కరు కూడా ఓపి స్లిప్పుల్ని వినియోగిస్తూ పేషెంట్స్ కి అందజేయాలని వారికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం ఓపి స్లిప్పులు ద్వారా వారికి ఇవ్వాలని మెడిసిన్ కూడా సక్రమంగా అందించి ఫాలో అప్ చేయాలన్నారు . వాటర్, చైర్స్, రాక్స్, బుక్స్, రిజిస్టర్స్, నెట్ కనెక్షన్ వారికి వచ్చిన బడ్జెట్ని అందుబాటులో తీసుకొని వాటి నుంచి ఉపయోగించాలని రసీదులు మెయింటైన్ చేయాలని, డ్రై డే ఫ్రైడే తప్పకుండా పాటించాలని మార్నింగ్ ఓపి డ్యూటీని నిర్వహించి మధ్యాహ్నం ఫీల్డ్ కి తప్పనిసరి వెళ్లాలని ఫేషియల్ అటెండెన్స్ ఇన్ టైం లో రెగ్యులర్ గా ఉండాలని పేర్కొన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు మాట్లాడుతూ తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని తల్లికి గర్భిణీ ఆయన దగ్గర నుంచి పూర్తిగా సర్వీసెస్ అందించాలని అలాగే బిడ్డలకు పూర్తిగా ఇమినేషన్ అందించాలని తల్లి బిడ్డ పూర్తి బాధ్యత వారిదేనని తల్లికి నార్మల్ డెలివరీస్ అయ్యే విధంగా ప్రోత్సహించాలని నార్మల్ డెలివరీస్ దగ్గర నుంచి తల్లిని బిడ్డని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు. మానవత్వంతో నిర్వహించాలని తెలిపారు. పిఓ ఎన్సిడి డాక్టర్ రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఓపి స్లిప్పుల్ని వినియోగిస్తూ పేషెంట్స్ కి అందజేయాలని వారికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ మొత్తం ఓపి స్లిప్పులు ద్వారా వారికి ఇవ్వాలని మెడిసిన్ కూడా సక్రమంగా అందించి ఫాలో అప్ చేయాలని, మనము నిర్వహించే ప్రతి పనిని సక్రమంగా చేయనట్లయితే మనకి ఎవరైనా స్టేట్ ఆఫీసర్ గానీ జిల్లా కలెక్టర్స్ గానీ వచ్చినప్పుడు మనము ఎలాంటి ఇబ్బందులు పడకుండా, ప్రతి ఒక్కరు కూడా చిత్తశుద్ధితో ఆత్మ అభిమానంతో మన ఓపి, ఫీల్డ్ డ్యూటీ కి వెళ్లి సర్వీసెస్ నిర్వహించి రిపోర్ట్స్ మొత్తం పూర్తిగా మెయింటైన్ చేయాలని తెలియజేశారు. బడ్జెట్ కూడా పూర్తిగా వినియోగిస్తూ రసీదులు మెయింటైన్ చేస్తూ, తీర్మానించిన తర్వాత మాత్రమే ప్రతి ఒక్క పైసా కూడా తీయాలని వాటిని బాధ్యతగా వినియోగించాలని డ్యూటీస్ నిర్వహించాలని తెలియజేశారు. 12 టైప్స్ ఆఫ్ సర్వీసెస్ విధిగా నిర్వహించాలని సక్రమంగా ప్రజలలో వ్యాధులు ప్రబలకుండా భయాందోళనలు చెందకుండా ప్రతి ఒక్కరి బాధ్యత మీపై ఉందని, బీపీలు గాని ఏవైనా చెకప్ చేయడం వారి హెల్త్ కి సంబంధించిన ప్రతి మెడిసిన్ వారికి అందజేయడం మీయొక్క బాధ్యతని నీ బాధ్యతను మర్చిపోకుండా ఎంతో ఔదార్యంతో సేవలు ఉన్నతంగా అందించాలని తెలియజేయడం జరిగింది. పిఓ సిహెచ్ఐ డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ మీకు అందించే బడ్జెట్ ప్రతిదీ కూడా విధిగా మీరు ఉపయోగించినట్లయితే మళ్లీ కొత్త బడ్జెట్ వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు కూడా తీర్మానం చేసిన తర్వాత బడ్జెట్ని ఉపయోగించాలని మీకు సంబంధించిన బుక్స్ గాని, రాక్స్ గాని, ప్రతి ఐటమ్ ని కొనుక్కోవచ్చని ప్రతిదీ కూడా రసీదు తీసుకొని మెయింటైన్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో డెమో సాంబశివరెడ్డి, డీపీవో దుర్గ పాల్గొన్నారు.

# ఓటిపి నెంబర్ చేపట్టడంతో 22 వేలు బ్యాంక్ ఖాతా నుండి దోచుకున్న సైబర్ నేరగాళ్లు

## –సైబర్ నేరం జరిగితే వెంటనే స్పందించి ఫిర్యాదు చేయండి: ఖమ్మం రూరల్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సైబర్ నేరగాళ్ల మాయలో పడి మోసపోయామని గుర్తిస్తే మొదటి గంటలోనే ఫిర్యాదు చేస్తే డబ్బులు వెనక్కి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఖమ్మం రూరల్ ఇన్స్పెక్టర్ యం.రాజు అన్నారు. ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట కు చెందిన ప్రవేటు ఉద్యోగి అయిన మనోజ్ కుమార్ ఫోన్ కు వచ్చిన ఓటిపి నెంబర్ చేపట్టడంతో 22 వేల ఐదు వందల రూపాయలు సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాత నుండి బదిలీ చేసుకున్నారని ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా పొరపాటున డబ్బులు ట్రాన్స్ఫర్ చేసి మోసపోయామని గుర్తిస్తే మొదటి గంటలోనే 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు చేస్తే డబ్బులు వెనక్కి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటుందని అన్నారు. సైబర్ నేరాల్లో ఎక్కువగా ఓటీపీ సంబంధించినవి, తప్పుడు సమాచారం, మోసపూరిత వాగ్దానాలతో జరిగే లావాదేవీలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.నేరగాళ్లు వినియోగించిన బ్యాంకు ఖాతాలను గుర్తించి వాటిలో లావాదేవీలను నిలిపివేయడానికి వీలవుతుందని, బ్యాంకు ఖాతాల నుంచి మరో ఖాతాకు జరిగే లావాదేవీలను బ్యాంకులు అమోదించడానికి గంట వ్యవధి ఉంటుంది కాబట్టి నేరగాళ్లు డబ్బును మళ్ళించినా, వాటిని నగదుగా మార్చుకున్నా తిరిగి రాబట్టడానికి తొలి గంటలో ఫిర్యాదు చేయడం ఉత్తమ మార్గమని అన్నారు.డిజిటల్ జాగ్రత్తల విషయంలో మీ చిరునామా, స్థానం, ఫోన్, ఆధార్, %్రూాచీ, ఐశీదీ% లేదా ఏదైనా వ్యక్తిగత వివరాలను ఫోన్ లేదా సందేశాల ద్వారా ఎవరితోనూ పంచుకోవద్దు.అవసరం లేని సంభాషణ తిరస్కరించకండి. ఎలాంటి అనుమానాస్పద సందర్భంలో అయినా మిమ్మల్ని మీరు రక్షించుకునే విధానం కాల్ కట్ చేయడమే. నంబర్ను నోట్ చేసి బ్లాక్ చేయండి. కాల్ సమయంలో ఎటువంటి నంబర్లను నొక్కవద్దు, వారి మాట వినవద్దు. వారు ఒత్తిడి తెచ్చినా, మిమ్మల్ని భయపెట్టినా, వెంటనే చెప్పినట్టు చేయాలని బలవంతం చేసినా అది సైబర్ క్రైమ్ అని గుర్తించండి.సైబర్ మోసగాళ్లు మిమ్మల్ని ట్రాప్ చేయడానికి రకరకాల అస్త్రాలు ప్రయోగిస్తారు. 1930/ లేదా https://cybercrime.gov.in/ లో నేరుగా ఫిర్యాదు చేయండి.

**సైబర్ క్రైమ్ జరిగే తీరు.**

1. మీరు 'డిజిటల్ అరెస్ట్'లో ఉన్నారని ఎవరైనా చెబితే స్పందించవద్దు. దేశంలో డిజిటల్ అరెస్ట్ అనే దానికే అవకాశం లేదు. భయభ్రాంతులకు గురి చేసి మోసం చేయడంలో ఇదో రకమైన పద్ధతి., 2. మీ కోసం వచ్చిన పార్సిల్ లేదా మీరు పంపిన ప్యాకేజీలో డ్రగ్స్ కనుగొన్నారని ఎవరైనా ఫోన్ చేసి చెబితే, ప్రతిస్పందించవద్దు. 3. WhatsApp లేదా SMS ఉపయోగించి మిమ్మల్ని సంప్రదిస్తే, అలాంటి వాటికి ప్రతిస్పందించవద్దు. 4. ఎవరైనా మీకు కాల్ చేసి, వారు పొరపాటున మీ UPI IDకి డబ్బు పంపారని మరియు వారు తమ డబ్బును తిరిగి ఇవ్వాలని కోరితే, అలాంటి కాల్స్కు ప్రతిస్పందించవద్దు. మీ ఖాతాలో డబ్బులు వచ్చాయో లేదో తనిఖీ చేసుకోండి. 5. ఎవరైనా Swiggy లేదా Zomato నుండి కాల్ చేస్తున్నారని మరియు మీరు 1 లేదా మరేదైనా నొక్కడం ద్వారా మీ చిరునామాను నిర్ధారించాలని చెబితే స్పందించకండి. 6. ఆర్డర్ లేదా రైడ్ లేదా మరేదైనా రద్దు చేయడానికి OTPని షేర్ చేయమని మిమ్మల్ని అడిగితే, ప్రతిస్పందించవద్దు. ఎట్టి పరిస్థితుల్లోనూ, మీ OTPని ఎవరితోనూ ఫోన్లో పంచుకోవద్దు.7. వీడియో మోడ్లో ఎటువంటి కాల్లకు సమాధానం ఇవ్వకండి.8. గందరగోళంగా ఉంటే మీ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఆ నంబర్ని బ్లాక్ చేయండి. 9. టెక్స్ట్, వాట్సప్లలో మెసేజీలలో నీలం రంగులో వ్రాసిన ఏ లింక్ను ఎప్పుడూ నొక్కకండి.

# మామిళ్ళ గూడెం శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమం






**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్**

శ్రీ చైతన్య స్కూల్, మమిళ్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో– "స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్" మంగళవారం ఘనంగా నిర్వహణ"స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్" ప్రత్యేకంగా "బేటి సమ్మాన్" "రెస్పెక్ట్ ద గర్ల్స్" అంశంపై ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించారు శ్రీ చైతన్య స్కూల్, మమిళ్లగూడెం – "స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్" ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి. లింగయ్య (సభ్యులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ) మరియు కె. శ్రీనివాస్ (ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్) హాజరయ్యారు.అతిథులు తమ అనుభవాలను పంచుకుంటూ, చిన్న వయసులోనే పిల్లల్లో సున్నితమైన నైపుణ్యాలు, గౌరవభావనలను పెంపొందించడంలో స్కూల్ పాత్రపై ప్రశంసలు గుప్పించారు.అమ్మాయిల గౌరవం, హక్కులు, సమానత్వం గురించి అవగాహన కల్పించారు, ప్రతి ఒక్కరు అమ్మాయిలలోని ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,ఏజిఎం చేతన్, హైస్కూల్ కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ నీరజ, డీన్ సైదుబాబు, స్మార్ట్ లివింగ్ ఇన్చార్జి చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి నియోజకవర్గ ప్రజ లకి నూతన సంవత్సర సంద ర్భంగా పాత సంవత్సరంలో ఎదుర్కొన్న కష్టాలను మరి చిపోతూ నూతన సంవత్స రాన్ని సుఖసంతోషాలతో గడ పుతూ స్వాగతం పలుకుతూ అష్టైశ్వ ర్యాలతో తులతూగాలని నియోజకవర్గ ప్రజ లందరికీ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు.

# పి ఆర్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ..

## ఘనంగా మండల అధ్యక్షుడు ఉద్యోగ విరమణ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పిఆర్టియు మండల అధ్యక్షులు జయకర్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఉమ్మడి చంద్రుగొండ మండలంలోని అన్నపురెడ్డిపల్లి పరిసర ప్రాంతాల్లోనే 28 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న పిఆర్టియు మండల అధ్యక్షులు జయకర్ శనివారం ఉద్యోగ విరమణ పొందిన ఆయనను మండలంలోని ఉపాధ్యాయులు, పలు సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో



సత్కరించి మండలంలో ఉన్న ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, ప్రధానోపాధ్యాయులు ఆంగోత్ వెంకటేశ్వర్లు, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి ధారావత్ రమేష్, రాష్ట్ర కార్యదర్శి నారాయణ, అసోసియేషన్ అధ్యక్షులు చల్లా భాస్కరరావు, రాష్ట్ర కార్యదర్శి ఈ వెంకటేశ్వరరావు, పిఆర్టియు మండల నాయకులు వై వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, టిటిఎఫ్ నాయకులు గంగాధర్ రావు, రాంకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇల్లందు సబ్ జైలును తనిఖీ చేసిన జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి మంగళవారం నాడు స్థానిక జైలును సందర్శించారు. అనంతరం ఆమె పలు సబ్ జైల్ రికార్డులు తనిఖీ చేసిశారు. ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత పాటించాలని ,ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తాము అని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు సబ్ జైల్ సూపరింటెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ సిహెచ్. భుజరంగ రాజు, సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్ బి. శాంతి స్వరూప్, టి నవీన్, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు కే. ఉమామహేశ్వరరావు ,కీర్తి కార్తీక్ , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి మంజునాధ అనే బాలుడు మృతి

## –మాచినేని పేట తండాలో విషాద ఛాయలు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని మాచినేని పేట తండా గ్రామపంచాయతీ చిన్న తండాలో మంగళవారం రెండున్నర ఏళ్ల మంజునాథ అనే బాలుడు ప్రమాదవశాత్తు నీటి తొట్టి లో పడి మృతి చెందిన సంఘటన జరిగింది. చిన్న తండాకు చెందిన లకావత్ అశోక్,శివాని దంపతుల కుమారుడు మంజునాథ ఆడుకుంటూ వెళ్లి నీటిలో నీటి తోటిలో పడి మృతి చెందాడు. బాలుడి తల్లి శివాని బట్టలు ఉతుకుతున్న సమయంలో మంజునాథ అక్కతో ఇంటి ఆవరణంలో ఆడుకుంటున్నాడు. కోతుల గుంపు ఇంటి వైపుకు రావడంతో వాటిని తరిమేందుకు శివాని వెళ్లింది. ఆవరణంలో ఆడుకుంటున్న మంజునాథ ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడిపోయాడు. కోతులను తరిమి వచ్చిన శివాని నీటి తొట్టిలో బాలుడు విగతజీవిగా పడి ఉండడాన్ని చూసింది. బయటకు తీసి చూసే సమయానికే బాలుడు మరణించి



ఉన్నాడు. బాలుడి మృతదేహం వద్ద తల్లి శివాని, బంధువుల రోదనలు మిన్నంటాయి. రెండున్నర ఏళ్ల బాలుడు మంజునాధ మరణంతో మాచిన్నపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి. తండ్రి అశోక్, తాత హమాలీ పని చేసేందుకు సుజాతనగర్ వెళ్లారని, నానమ్మ తార కూలి పనికి వెల్లిందని తండావాసులు తెలిపారు.

# తెలంగాణ ప్రాంత ప్రజల తరపున చంద్రబాబుకు కృతజ్ఞతలు

## –ముద్రగడ వంశీ

**ఇల్లందు,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారుసు లేఖలకు టిటిడి అనుమతి కోసం ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడు ఈ అంశం పై చర్చించి అనుమతి తీసుకున్నారని, తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టిటిడి ఇకపై తెలంగాణ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు ,ఎమ్మెల్సీలకు విఐపి బ్రేక్ దర్శనానికి వారానికి రెండు సిఫార్సు లేఖలకు ఏపీ సీఎంచంద్రబాబు నాయుడు అంగీకారం తెలపడం సంతోషకరమని ముద్రగడ వంశి అన్నారు. ఇందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కు ఇల్లందు నియోజకవర్గ టిడిపి కన్వీనర్ ముద్రగడ వంశీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల పై చంద్రబాబు నాయుడు కు అమితామైన ప్రేమ ఉందని అందుకు ఇదే నిదర్శనం అని భక్తుల ఇబ్బందులను గమనించి అనుకూల నిర్ణయం తీసుకున్న చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తూ లేక ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కి ఇక్కడి పరిస్థితులు వివరించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలిపారు.



# యస్.బి.ఐ.టి.లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## – విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని ఆహ్వానించిన గుండాల కృష్ణ

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రతి సంవత్సరం మన జీవితంలో నూతన అనుభ వాలను, ఆనందాలను తీసుకు వస్తుందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత సంవత్సర అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని నూతన సంవత్సరాన్ని ప్రణాళికా బద్ధంగా దిద్దుకోవాలని వారు సూచించారు. 2024 తమకు న్యాక్ ఏప్లస్తో పాటు అటానమస్ హెూదాను తెచ్చిపెట్టిందని వారు గుర్తు చేశారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన నూతన సంవత్సర ఆహ్వాన వేడుకలలో కృష్ణ కేక్ కట్ చేస్తూ కోలాహలంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను అధ్యాపకులకు, విద్యార్థులకు మరియు వారి తల్లి దండ్రులకు తెలియచేసారు.గడిచిన సంవత్సరంలో ఖమ్మం జిల్లాను వరదలు ముంచెత్తిన సంఘటనను గుర్తు చేసుకుంటూ, ఖమ్మం వాసులు వారి మానవత్వాన్ని చాటిన విధానాన్ని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి కొనియాడారు. ఖమ్మం వాసులతో పాటు యస్.బి.ఐ.టి. అధ్యాపకులు, విద్యార్థులు చేపట్టిన నిత్యవసర వస్తువుల పంపిణీ, అన్నదానం, పుస్తక వితరణ వంటి కార్యక్రమాలను గుర్తు చేసి ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రకృతి వైపరిత్యాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు, అధ్యాపకులు ముందుంటారని వారు ఈ సందర్భంగా తెలియజేసారు.సంవత్సరంలో మార్పు రావడమే కాక విద్యార్థులలోను మార్పు కనిపించేలా ప్రయత్నం చేయాలని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ పేర్కొన్నారు. గడచిన సంవత్సరంలో జరిగిన లోపాలను పునరావృతం కాకుండా వాటి అనుభవంతో మరింత పరిపక్వత కలిగి మసులుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా వారు కళాశాల అధ్యాపక బృంధానికి గడిచిన సంవత్సరంలో అందించిన తోడ్పాటుకు గాను కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, హెచ్.ఓ.డిల తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డాఎం యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ ఆఫీసర్‌ను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై గా భాధ్యతలు నిర్వహిస్తూ.. ఉద్యోగ విరమణ పొందిన SK. గౌస్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, ఆర్ ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ జానీమియా పాల్గొన్నారు.

# కొత్త ఉత్సాహం కొనసాగాలి



## – తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):** కొత్త ఏడాది... కొత్త ఆశలు.... కొత్త కోరికలు.... కొత్త లక్ష్యాలు.... కొత్త ఆశయాలు.... కొత్త నిర్ణయాలు.... కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటింటా ఆనందాలు.... ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# ప్రేమ వ్యవహారమే.... ఆత్మహత్యకు కారణమా?

-తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల విద్యార్థి ఆత్మహత్య

-ఆత్మహత్యకు కారణాలు పరిశీలించిన ఆర్డిఓ నరసింహారావు, ఏసిపి రహమాన్

-మృతుడు సాయి వర్ధన్ ప్రేమ లేఖ రాసి మృతి చెందినట్లు ఆధారాలు లభ్యం

- ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ను, హౌస్ మాస్టర్ మోషేను సస్పెండ్ చేసిన ఆర్డిఓ

- కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సింగ్ జాబ్, త్వరలో ఎక్సిగ్రేషియా హామీ .... ఆర్డిఓ

- ఆర్డీవో హామీ మేరకు ఆందోళన విరమించిన విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు





మధిర, సూర్య మేజర్ న్యూస్:
ఖమ్మం జిల్లా మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న యం. సాయి వర్ధన్ అనే విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే వత్సవాయి మండలం పోలంపల్లి కి చెందిన సాయి వర్ధన్ కుటుంబం మెకానిక్ పనిచేసేందుకు ముదిగొండ వచ్చి జీవనం కొనసాగిస్తూ పదవ తరగతి పాసైన తన కుమారుడు సాయి వర్ధన్ ను మధిర మండలం కృష్ణాపురం గ్రామంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (ముదిగొండ)



కాలేజీ లో ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో జాయిన్ చేశారు. అంతా మంచే జరుగుతుంది తరుణంలో సాయి వర్ధన్ ఆత్మహత్య చేసుకొనే ముందు రోజు వాళ్ల తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి వచ్చాడు ఆ రాత్రి ఏం జరిగిందో ఏమో తెల్లవారేసరికి సాయి వర్ధన్ ఉరితాడుకు వేలాడుతూ కనిపించాడు. విషయం గమనించిన కాలేజీ బాధ్యులు సమాచారాన్ని రూరల్ పోలీస్ స్టేషన్ కు అందించగా మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తన సిబ్బందితో ఘటనా స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. విద్యార్థి ఆత్మహత్య విషయాన్ని తెలుసుకున్న వైరా ఏసీపీ




రహమాన్, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు అక్కడకు చేరుకొని దర్యాప్తు కొనసాగించగా మృతదేహం వద్ద ఒక ప్రేమ లేఖ దొరికినట్లు ఆ ప్రేమలేఖను పోలీసులు మీడియా సమక్షంలో చదివి వినిపించారు. దొరికి ప్రేమలేఖ ఆధారంగా సాయి వర్ధన్ ఆత్మహత్యకు పాల్పడ దానికి ప్రేమ ఒక కారణం కావచ్చునని భావిస్తు న్నారు.కళాశాలలో విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవ హరించినందుకు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ను హౌస్ మాస్టర్ మోషేను సస్పెండ్ చేస్తున్నట్లు ఆర్డిఓ నరసింహారావు ప్రకటించారు. ఇది ఇలా ఉండగా సాయి వర్ధన్ ఆత్మహత్యపై విద్యార్థి సంఘం నాయకులు తల్లిదండ్రులు ధర్నా చేపట్టగా ఆర్డీవో నరసింహారావు కలెక్టర్ తో సంప్రదింపులు జరిపి మృతుడు సాయి వర్ధన్ కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ను మరియు ఎక్స్గ్రేషియా ఇప్పించే విధంగా హామీ ప్రకటించారు. దీంతో విద్యార్థి సంఘ నాయకులు తల్లిదండ్రులు ఆందోళన విరమించారు.

# అమరావతి తరహాలో బౌద్ధక్షేత్రం అభివృద్ధికి చర్యలు

-ఫణిగిరి నుంచి సాగర్ వరకు బుద్దిస్ట్ సర్క్యూట్ కి యాక్షన్ ప్లాన్

-పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్, -ప్రభుత్వం పర్యాటక హబ్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు

-క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి

-బౌద్ధక్షేత్రం ను సందర్శించిన పురావాస్తు,టూరిజం అధికారులు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
ఫణిగిరి నుంచి నాగార్జున్ సాగర్ వరకు బుద్దిస్ట్ సర్క్యూట్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ చేపడుతుందని పురారావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం ను రాష్ట్ర రెవిన్యూ గృహా నిర్మాణ.సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు పురావాస్తు, టూరిజం అధికారులు మంగళవారం బౌద్ధక్షేత్రం ను సందర్శించారు. పర్యాటకుల ను ఆకర్షించేలా తగిన సౌకార్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. చాలా అనే గ్రామంలో బుద్దిష్టికి ఫేమస్ అన్నారు. ఈ మధ్యనే అక్కడ తవ్వకాలు కూడా చేపట్టినట్టు తెలిపారు. ఇక్కడి బౌద్ధ క్షేత్రంను అమరావతి తరహాలో అభివృద్ధి చేయాలని యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బౌద్ధ క్షేత్రం వద్ద అన్ని సౌకార్యాలు కల్పించి బుద్దిస్టులు వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటకులకు అనుగుణంగా



అభివృద్ధి చేసే విషయంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ అసిస్టెంట్ డిప్యూటీ డైరెక్టర్ ఇంజనీర్ నరసింహారావు, పర్యాటకశాఖ ఎస్.ఈ. సరిత,జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి,డి.ఈ రామకృష్ణ,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు,శాఖమూరి రమేష్,కొర్లకుంట నాగేశ్వరరావు,రాయపూడి నవీన్,బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ,కోడలి గోవిందరావు,వేగినటి లక్ష్మీ నరసయ్య, కడియాల నరేష్,ఎడవల్లి నాగరాజు పాల్గొన్నారు.

# 31 వ జాతీయస్థాయి ఎన్సిఎస్సి పోటీలకు ఎంపికైన త్రివేణి విద్యార్థి అభినందించిన డైరెక్టర్ వీరేంద్ర చౌదరి



ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థి డార్విన్ బాలాజీ గైడ్ టీచర్ ఇ.వి యస్ ఆధ్వర్యంలో హైదరాబాదు బేగంపేట లో జరిగిన రాష్ట్రస్థాయి ఎన్సిఎస్సీ పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతిని పొందాడు. ఈ జనవరి 3వ తేదీ నుండి 6 వరకు భోపాల్ లో జరగనున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించాడు. బాలాజీ చేసిన ప్రాజెక్టు సొల్యూషన్స్ టు ద కన్సర్వేషన్ ఆఫ్ బయో డైవర్సిటీ ఫ్రొం ద గ్రానైట్ ఎగ్జాస్టర్స్. పై చేసిన ప్రాజెక్టు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా అనేక ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు అని అన్నారు.మరియు ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో బాల్యం నుంచే మంచి వ్యక్తులను కలిగి ఉన్నారని ఆ కారణం చేతనే ప్రాజెక్ట్ జాతీయ స్థాయికి ఎంపికైందని త్రివేణి విద్యార్థులకు విజయం ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థి డార్విన్ బాలాజీని గైడ్ టీచర్ ఇ.వి సుబ్బారావు అభినందించారు.
ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే కోలుకోవాలని పూజలు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి డిసెంబర్31)వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారని ఎమ్మెల్యే త్వరగ కోలుకోవాలని పూజలు,ప్రార్ధనలు చేస్తున్నట్లు సింగరేణి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) తెలిపారు.మంగళవారం టోనీ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే వైరల్ ఫీవర్ సోకటంతో హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని, ఆయురారోగ్యాలతో నూతన సంవత్సరంలో ఉత్సాహంగా ప్రజలకు సేవలందించాలని ఆలయాలు,చర్చిలు, మసీదులలో ప్రార్ధనలు చేస్తున్నట్లు తెలిపారు.



# ఆరు గ్యారంటీలు అమలు కై 2025 లో ఉధృతంగా ప్రజా పోరాటాలు

**– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్**




**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 31 ఖమ్మం నగరం ఖానాపురం హవేలి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటీలు అమలు చేయకపోతే 2025 సంవత్సరం అంతా ప్రజలను సమీకరించి ఉధృతంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం వడ్డేపల్లి నరేంద్ర అధ్యక్షతన జరిగిన ఖానాపురం హవేలీ మండల కమిటీ సమావేశంలో శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగతావన్నీ పాక్షికంగా అమలు జరిపి మేం మొదటి సంవత్సరంలోనే అన్ని హామీలు అమలు చేశామని గొప్పలు చెప్పడం కోసం సభలు జరపడం సిగ్గుచేటని ఆయన ఎద్దేవా చేశారు. ప్రధానంగా ఖమ్మం నగరంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని నగర పాలన నత్తనడకన సాగుతోందని శ్రీకాంత్ ఆరోపించారు. ఖమ్మం నగరంలో వేలాదిమంది ఇళ్ల స్థలాలు లేక సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ సర్వేల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప పథకాల అమలు కావడం లేదని ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులను గుర్తించి వారికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇళ్ల కేటాయించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సరైన కాదని ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కబ్జాదారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను కాపాడకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ ఖానాపురం హవేలీ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య కార్మికులు సరిపోయినంతమంది లేకపోవడం వల్ల పారిశుద్ధ్యం పడకే సిందని వెంటనే అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి ఎప్పటికప్పుడు డ్రైనేజీలు, రోడ్లు శుభ్రపరిచి ప్రజలను అనారోగ్య సమస్యల నుండి కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సింగరేణి మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక..

**–జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల హామీ నెరవేర్చాలి..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్31)మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ మంగళవారం ఎన్నుకున్నారు. సింగరేణి శివాలయ మండపంలో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో భీమవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భీమవరపు శ్రీనివాసరావు(వెలుగు),ప్రధాన కార్యదర్శిగా బాదావత్ రాము(దిశ), ఉపాధ్యక్షులుగా కొత్తూరి శ్రీనివాసరావు సహాయకార్యదర్శిగా బానోత్ బాలునాయక్(ఆంధ్రప్రభ)కోశాధికారిగా పాలిక శ్రీను(సాక్షి)గౌరవ అధ్యక్షులుగా కొండపల్లి వెంకటేశ్వర్లు(వార్త) లను ఎన్నుకున్నారు. జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు,ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామిని నేరవేర్చాలని, జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, వృత్తి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని సమావేశం తీర్మానించింది. అనంతరం పాత,కొత్త కమిటీ లను సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఏపూరి లక్ష్మీనారాయణ,అనంతారావు వెంకటాచారి,పగడాల నాగేశ్వరరావు, ముక్కా వెంకటేశ్వర్లు,చిన్ని ప్రవీణ్‌కుమార్, దారావత్ కళ్యాణ్, కేతిమళ్ల సురేష్, జంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**–పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సాధ్యమేనని పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు పిలుపునిచ్చారు.స్కోప్ ఆర్డి మై చాయిసేస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాలడుగు లో గల స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి ఆ నిరంతరం కృషి చేస్తు దని తెలిపారు.బాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వనియోగించాలని హేతువు పలికారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు .అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు .అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్ముడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహ హాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత జిల్లా న్యాయ సేవ అధికార పారా లీగల్ వాలంటీర్ మాధవి లత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మనియెల్ , ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివేణి నూతన సంవత్సర వేడుకలు






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

త్రివేణి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కటింగ్ చేసి ఉపాధ్యాయిని పాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే కొత్త సంవత్సరం క్యాలెండర్లను అందరికీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా 2024 వ సంవత్సరం పూర్తయి 2025వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని 2024వ సంవత్సరంలో పొందిన శుభాలు ఆనందదాయకమైన అంశాలను మననం చేసుకుంటూ విచారకరమైన విషయాలను మాత్రం మరిచిపోతూ తిరిగి ఆనందాన్ని పొందడానికి నూతన సంవత్సరంలోకి అడుగు పెడదామని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ సర్వ శుభాలు శుభ ఫలితాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ విద్యార్థులకు నాసా కిట్టు పంపిణి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జిమ్మబండ బ్రాంచిలో విద్యార్థులను ప్రోత్సహించడానికి మరియు వారిలో ఉన్న ప్రతిభను , సృజనాత్మకతను వెలికి తీయడానికి నాసా కాంటెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు "నాసాకిట్లు" పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాసా డిస్ట్రిక్ట్ కన్వీనర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అఫ్ ఫిజిక్స్ డా? నర్సింగు శ్రీనివాసరావు పాల్గొని ఏజీఎం రాంకీ తో కలిసి పిల్లలకు కిట్లు పంపిణీ చేశారు . ఈ నా సా కాంటెస్ట్ అంతరిక్షంలో ఎలా జీవించాలి అనే అంశంపై ఈ సంవత్సరం టీమ్ తో వినుత్న ప్రాజెక్టుపై పనిచేయడానికి విద్యార్థులను ప్రోత్సహిస్తుందని అన్నారు . నారాయణ విద్యా సంస్థల్లో నిరంతరంగా ఈ నాసా కాంటెస్ట్ కొనసాగుతూ విజయాలను చవిచూస్తుందని అన్నారు . ఈ సంవత్సరం కూడా విజయం చేకూరాలని నర్సింగు శ్రీనివాసరావు ప్రాజెక్టు వివరాలను తెలుసుకొని విద్యార్థులను అభినందించారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేఖ , ఏ ఓ నర్సింహారావు , నాసా ఇంచార్జ్ అపర్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

# ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన పెనుబల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన పరసా శ్రీలక్ష్మి (35) ఆర్థిక ఇబ్బందులతో మంగళవారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి అన్న పరసా వెంకటకృష్ణ వి.ఎం బంజర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వియ్యం బంజర కే వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# సింగరేణి జీఎంను కలిసిన 21పిట్ అఖిల పక్షం

**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)** -నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఇల్లందు ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య ను మంగళవారం 21పిట్ ఏరియా అఖిలపక్షం కమిటీ నాయకులు కలసి సత్కరించారు.అనంతరం 21పిట్ ఏరియా లో నివసిస్తున్న ప్రజల సమస్యలను వారికి తెలియజేయం చేశారు. సింగరేణి కొత్తగా ఏర్పాటు చేయబోయే జే కే 5 పూసపల్లి ఎక్సటెన్షన్ ఓపెన్ కాస్ట్ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకోవాలని, అక్కడ నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలనీ ,నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన జీ ఎం కృష్ణయ్య తమ పరిధిలో ఉన్న సహాయ సహకారాలు చేస్తామని తెలిపినట్లు అఖిలపక్షం తెలియజేశారు. ఈ కార్యక్రమములో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, విజయ లక్ష్మి నగర్ మాజీ ఎం పీ టీ సీ పూనెం సురేందర్, సీపీఐ పార్టీ నాయకులు వద్ల శ్రీను, మంచాల వెంకటేశ్వర్లు, బీ ఆర్ ఎస్ నేత తాండ్ర నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎట్టి హరికృష్ణ, సీపీఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్,టీడీపీ నాయకులు క్లింట్ రోచ్, గుళ్ళ మొగిలి , సిపిఐ ఎం ఎల్ న్యూ డెమొక్రసీ లాలు, గుళ్ళ సదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిరహిత సమాజం మనందరి ధ్యేయం

**జిల్లా ఎస్.పి . రోహిత్ రాజు**



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** సమాచార హక్కు సంరక్షణ చట్టం 2005 నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్.పి . రోహిత్ రాజు చేతుల మీదుగా క్యాలెండర్ల ఆవిష్కరణ జరిగింది.సమాచార హక్కు సంరక్షణ బృందం క్యాలెండర్లను ఆవిష్కరించారు నిత్యం సమాచార హక్కు సంరక్షణ చట్టం 2005 గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్న తెలంగాణ స్టేట్ ఆర్గనైజర్ మహమ్మద్ రియాజ్ అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పారదర్శకత జవాబు దారితనం అవినీతిరహిత సమాజం మనందరి ధ్యేయమని, సమాచార హక్కు సంరక్షణ చట్టం 2005 నాయకులను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సమాచార హక్కు చట్టం వాస్తవిక సమాచారం కేరాఫ్ అడ్రస్ అని జిల్లా ఎస్పీ అన్నారు. సమాచార హక్కు సంరక్షణ 2005 నాయకులను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయక కార్యదర్శి మొహమ్మద్ రియాజ్, జిల్లా నాయకులు బొందుగుల జ్యోతి, యశ్వంత్, ఎస్కే పాషా హలీం, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న 643 గురుకులాల్లో 5వ తరగతి అన్ని సీట్లకు ప్రవేశానికి గాను 6,7,8,9 తరగతుల బ్యాక్లాగ్ సీట్ల భర్తీ కోసం ఫిబ్రవరి 23న పరీక్ష నిర్వహించబడుతుందని, దానికిగాను ఫిబ్రవరి ఒకటో తారీకు వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని గుండాల గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ విప్పా సత్యనారాయణ సూచించారు. కావున గురుకులాల్లో చదవాలనే ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ ఆధార్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రము, స్టడీ సర్టిఫికెట్స్ తో ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం 6302299811 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.

# పాల్వంచ మున్సిపల్ కార్మికులకు అల్పాహారం పంపిణీ




**పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్)-** లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన ఆకిరెడ్డి శ్రీనివాసరావు (రేగళ్ల శ్రీను) మాతృమూర్తి రాజమ్మ గారి జ్ఞాపకార్థం సందర్భంగా మంగళవారం 187 మందికి అల్పాహారం ఏర్పాటు చేయగా మున్సిపల్ కమిషనర్ సుజాత కార్మికులకు అల్పాహారం, అందించారు. పాల్వంచ మండలం యానం బైలు గ్రామానికి చెందిన బుడగం నాగేశ్వరరావు అరటిపళ్ళు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుజాత మాట్లాడుతూ సేవా దృక్పథంతో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమం ఎంతో పుణ్యమని ఇలాంటి సేవా దృక్పథం మరికొంతమందికి ఆదర్శంగా నిలుస్తుందని ఈ కార్యక్రమము ఏర్పాటు చేసిన ఆకి రెడ్డి శ్రీనివాసరావు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు కనగాల, అనంతరములు బుడగం నాగేశ్వరరావు, నల్లెల వాసు, పారిపత్తి వెంకటేశ్వర్లు, కొళ్ల మోహన్ రావు, బోశెట్టి సాంబయ్య, కతోజు నాగేంద్ర, తాజుద్దీన్, లక్ష్మీదేవిపల్లి మాజీ ఉపసర్పంచ్ రాజశేఖర్, గాదేపల్లి వీరభద్రం, యద్దపల్లి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# కపటం లేని మనిషి కాటం రమేష్

## ఉద్యోగం ఆయనకు దైవ సమానం

## రమేష్ పదవీ విరమణ సభలో జీఎం పర్సనల్(ఐ ఆర్ అండ్ పిఎం) కవితా నాయుడు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కాటం రమేష్ తన 31 ఏళ్ల సర్వీసులో ఎలాంటి కపటం, ద్వేషం లేకుండా తన విద్యుక్త ధర్మాన్ని పూర్తి చేశారని సింగరేణి జనరల్ మేనేజర్ పర్సనల్ (ఐ ఆర్ అండ్ పిఎం) కవిత నాయుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సింగరేణి హెడ్ ఆఫీస్ లో జరిగిన రమేష్ పదవి విరమణ సభకులో ఆమె మాట్లాడారు. హెడ్ ఆఫీస్ స్టాఫ్ తలలో నాలుకలుగా మెదిలిన రమేష్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని ఆమె సూచించారు. డ్యూటీ సమయాల్లో నిర్వహించిన కొన్ని మరుపురాని ఘటనలను ఆమె చెబుతుండగా పలువురు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ జనరల్ మేనేజర్ పర్సనల్ బసవయ్య మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో సహజమేనని కాకపోతే సర్వీసులో ఉన్నన్ని రోజులు వారు చేసిన మంచి పనులనే తోటి ఉద్యోగులు గుర్తుపెట్టుకుంటారని అన్నారు. నీతి నిజాయితీగా రమేష్ సింగరేణి సంస్థలో పనిచేశారని, విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో శేష జీవితాన్ని గడపాలని కోరారు. అనంతరం కంపెనీ ఏర్పాటుచేసిన గిఫ్ట్ జిఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ ఆర్ సి) కె శ్రీనివాసరావు రమేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి యం పర్సనల్ (ఈ ఈ అండ్ సి ఎస్ ఆర్) బి.నిచోలాస్, ఏఐటీయూసీ నాయకులు కిష్టాఫర్, సామల రామ, కే శంకర్ బాబు, మేదరి నరసయ్య, రమేష్ సతీమణి సరళ, ముగ్గురు కుమార్తెలు, అల్లుళ్ళు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ సర్వే సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన

## కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో దరఖాస్తుదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికే రూ 5 లక్షలు ఇస్తామని ప్రకటిస్తుంది తప్ప ఆచరణలో అనేక కోరీలు పెడుతుందని ఆయన విమర్శించారు.నిరుపేదలు సర్వేలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు సైతం కొంతమంది దురుసుగా మాట్లాడుతుండడం బాధాకరమని ప్రజా ప్రతినిధులు కూడా తమ ఇంట్లో ఆస్తినిచ్చినట్లుగా దరఖాస్తుదారులతో మాట్లాడుతుండడం హాస్యాస్పదమని వీటన్నిటికీ రానున్న కాలంలో ప్రజలు సరైన బుద్ధి చెబుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుపేదల విషయంలో ప్రజా ప్రతినిధులు అయిన అధికారులైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని మాట తుళ్ళితే తప్పకుండా ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని ఆయన హెచ్చరించారు.ప్రజల సైతం దురుసుగా మాట్లాడే అధికారులను ప్రజాప్రతినిధులను ఎప్పటికప్పుడు నిలదీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పేర్లు మిస్సయిన వారిని తప్పులు పడ్డవారిని, తప్పులు సరిదిద్దాలని, సర్వే తేదీ పొడిగించాలని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎడిటింగ్ అవకాశం కల్పించాలని, ఆన్లైన్ చేయడంలో లోపాల మూలంగా పేర్లు ఎంటర్ కాని వారిని నూతన దరఖాస్తులు తీసుకోవాలని, నూతన దరఖాస్తుదారుల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం తహసిల్దార్ కార్యాలయంలో మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు.అదేవిధంగా మున్సిపాలిటీ ఏరియాలో ఇందిరమ్మ ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేకపోతే ఈ సమస్యల సాధన కోసం పోరాటం ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో నూతన సంవత్సర వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి ,సూర్య(మేజర్ న్యూస్)-** శ్రీనగర్ పంచాయతీ లో ఉన్న ఇందిరానగర్ శ్రీనగర్, సాయినగర్ అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం అంగరంగ వైభవంగా న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు.ఆ వేడుకలకు ముఖ్య అతిథులుగా అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి, శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపీటీసీల సంఘం మాజీ అధ్యక్షురాలు, బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షులు కొల్లు పద్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరానికి వెల్కమ్ స్వీటు గా కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి సరికొత్తగా ఆహ్వానం పలుకుతూ ఈ 2025 వ సంవత్సరం అందరి జీవితాలలో పరిమళాలను వెదజల్లే విధంగా ఉండాలన్నారు. కొత్త సంవత్సరంలో అందరి జీవితాల్లో అంతా కొత్త కొత్తగా అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే కష్టపడి సాధించాలని ఆకాంక్షిస్తూ అందరూ న్యూఇయర్ వేడుకల్లో ప్రమాదాలకు తావు లేకుండా ప్రధానంగా యువత అత్యుత్సాహంతో కాకుండా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ నూతన సంవత్సరం జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పద్మ,పుష్ప,అంజలి, చిన్నాదేవి, విజయలక్ష్మి, పద్మ, ఆదిలక్ష్మి, అంజమ్మ,విజయశ్రీ , సరోజిని, సుజాత,గంగ, నిరోష, దేవి, చంద్రకళ, రత్నమ్మ, భారతి,అశ్విని, ఆయమ్మలు మణి, మల్లమ్మ, పద్మ, జయంతి, పిల్లలు, పిల్లల తల్లులు పాల్గొని ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో నూతన సంవత్సర వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి ,సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క ని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీరా శివ నాయక్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రం, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పసుపులేటి శ్రీను, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్నాయక్, రూప్లా నాయక్ లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఎదుర్కుంటున్న సమస్యలను మంత్రికి తెలిపారు. సానుకూలంగా స్పందించినా మంత్రి త్వరలో వారి అన్ని సమస్యలను ముఖ్యమంత్రితో చర్చించి సమస్య పరిష్కారం కు చొరవ చూపుతానని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ జనవరి మూడో తారీఖున అన్ని జిల్లా నాయకులతో చర్చలకు ఆహ్వానిస్తాము అని హామీ ఇచ్చారు.

# రైతాంగ ఉద్యమంపై మోడీ ప్రభుత్వ అణిచివేత, ఉక్కుపాదాన్ని ఖండించండి

**శంభు సరిహద్దులో బాష్పవాయుగోళాల ప్రయోగంసిగ్గు చేటు**

**ఢిల్లీ సరిహద్దులో ముండ్ల కంచెలు, రోడ్లపై మేకులు, ఇనుప బారికేడ్ల తో మోడీ సర్కార్ చేసిన దాడిని ఖండించండి**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** రైతాంగ ఉద్యమంపై మోడీ ప్రభుత్వ అణిచివేత, ఉక్కుపాదాన్ని ఖండించాలని, శంభు సరిహద్దులో బాష్పవాయుగోళాల ప్రయోగంసిగ్గు చేటని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. రంగారెడ్డి అన్నారు. మంగళవారం కొత్తగూడెంలో జరిగిన జిల్లా కార్యవర్గంలో అయన పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెస్ పి గ్యారెంటీ చట్టం తో పాటు ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం తీసుకున్న రైతుల భూములకు, 2013 ప్రకారంగా న్యాయపరమైన ధర కట్టిఇవ్వాలని డిమాండ్ తో పాటు 11 అంశాలను పరిష్కరించాలని రైతాంగాం శాంతియుతంగా పాదయాత్ర ప్రారంభించారని తెలిపారు. 101 మంది కాలినడకన బయలుదేరిన కానీ మీరు రైతులేనా రుజువు చేసుకోండని పోలీసుల అడ్డగించడం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపికేఎస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రైతులను చూసి మోడీ సర్కార్ భయపడుతూ ఢిల్లీలో అడుగుపెట్టనీ యటం లేదన్నారు. బీజేపీ పాలిత ప్రభుత్వాలు అన్నదాతల్ని అడ్డుకుంటున్నాయన్నారు. ఢిల్లీలో శాంతి భద్రతలు కేంద్రం చేతిలో ఉండటంతో కేంద్ర సర్కారు మరింతగా రెచ్చిపోతోంది. ఇటు శంభు సరిహద్దులోనూ, అటు యూపీలోనూ అన్నదాతలపై పాలకుల అరాచకం అస్సలు ఆగటంలేదు. తాజాగా, శని వారం, ఆదివారం శంభు సరిహద్దు వద్దకు చేరిన రైతులపై హర్యానా సర్కార్ బరితెగించింది. ఢిల్లీ వైపు వెళ్లనీయకుండా బాష్పవాయుగోళాలను ప్రయోగించింది. హెచ్చరిక లేకుండా నాటి చారి చేయడం ప్రజాస్వానికి చర్య అవుతుందన్నారు. ఢిల్లీలో అడుగడుగునా ముండ్ల కంచెలు, రోడ్లపై మేకులు, బాడీకేడ్లతో అడ్డుకున్నది. రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని , రైతులపై పెట్టిన కేసుల్ని ఎత్తి వేయాలని,అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం. డిమాండ్ చేస్తుంది. దేశానికి అన్నం పెట్టే రైతుపై మోడీ సర్కార్ విదేశ సైనికులపై చేసే దాడి సైతం మర్పించే విధంగా ఉందని ఈ దాడిని ప్రజాస్వామీకు వాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమావేశం అనంతరం కేంద్ర ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరసన తెలుపటం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య. ముద్దా బిక్షం నాయన రాజు కే కల్పన. ఈ సంశంకర్. మాచర్ల సత్యం.బానోత్ ధర్మ. నో పా భాస్కర్ .కల్లూరు కిషోర్. ఆమర్లపూడి రాము. బుర్ర వెంకన్న. పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ప్రజలందరికీ ఆంగ్ల సంవత్సరాది నూతన సంవత్సర శుభాకాంక్షలను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు. రానున్న నూతన సంవత్సరంలో పోలీస్, రెవెన్యూ,మీడియా ప్రతినిధులు, జిల్లా అధికారులు, కార్మికులు, కర్షకులు,రైతులు, మహిళలు, యువతీయువకులు,విద్యార్థులు వారువారు ఎంచుకున్న రంగాల్లో ఎలాంటి ఒడిదుడుకులు,ఆటంకాలు ఎదురుకాకుండా దిగ్విజయంగా ముందుకు సాగాలని మనసారా ఆకాంక్షించారు. గడిచిన ఏడాది చేదు,తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రెట్టించిన ఉత్సాహంతో నూతన ఏడాదిని ప్రారంభించాలని ఆకాంక్షించారు.

# సింగరేణి విద్యాసంస్థలను ఎక్సలెన్సీగా తీర్చిదిద్దేందుకు కృషి

**సంస్థ సి అండ్ ఎండి బలరాం ఆదేశాలతో ముందుకు.**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్ )-** సింగరేణి విద్యాసంస్థలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా తీర్చిదిద్దేందుకు ఆ విద్యాసంస్థల సెక్రటరీ గుండా శ్రీనివాస్ ఎంతగానో కృషి చేస్తున్నారు. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి మహిళా కళాశాల ఎడ్యుకేషన్ సెక్రటరీ ప్రణాళికలు రూపొందించారు. విద్యాసంస్థల సెక్రటరీ శ్రీనివాస్ సారధ్యంలో మేరకు కళాశాల కరస్పాండెంట్ సునీల్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శారద సూచనల మేరకు ముందడుగు పడింది. ఈ మేరకు ఇన్ఫోసిస్ వారు నిర్వహిస్తున్న ఇన్ఫోసిస్ ఫ్రీ ప్రగతి కో హోర్ట్ -4, 2025 సంవత్సరంలో 12 వారాలపాటు కెరియర్ డెవలప్మెంట్ ఆన్లైన్ శిక్షణ ప్రోగ్రాం జనవరి నుండి ఏప్రిల్ నెల వరకు 18 సంవత్సరాల నుండి విద్యార్థినులకు అవకాశం కల్పించడం జరిగింది. ఈ శిక్షణ ద్వారా విద్యార్థినులు స్వీయ వృద్ధి, వృత్తిపరమైన ప్రగతి, అభివృద్ధితోపాటు నాయకత్వ నైపుణ్యాలలో తమ కెరియర్ ను పెంపొందించుకునే అవకాశం ఉంటుంది. ఈ శిక్షణ ప్రోగ్రాం కు కోఆర్డినేటర్ గా డాక్టర్ దేవకి ఎంపికయ్యారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగపరచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు.

# చంద్రుగొండలో పోలీసులు ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** పాత సంవత్సరానికి వీడ్కోలు పలికేందుకు మండల ప్రజలు సిద్ధమయ్యారు. న్యూ ఇయర్ వేడుకలను మండల యువత భారీగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే నూతన సంవత్సరానికి పునస్కరించుకొని మండల పరిధిలో ఉన్న 14 గ్రామపంచాయతీల్లో ఉన్న ప్రజలు, యువత నూతన సంవత్సర ప్రత్యేక వేడుకలకు సిద్ధమయ్యారు. దీంతో ఎలాంటి అమాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు చంద్రుగొండ పోలీసులు మండల వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనదారుడు ని ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. యువత ర్యాష్ డ్రైవింగ్ చేస్తు పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా రాత్రి 8 నుంచి బుధవారం ఉదయం 7 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. డ్రగ్స్, గంజాయి, ఎవరైనా సేవించిన, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జరుపుకోవాలని సూచించారు.



# ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ పోటీలు..

**జనవరి 3న కొత్తగూడెంలో విజేతలతో వర్క్ షాప్**

**డీఈవో వెంకటేశ్వర చారి**

**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలోని పోలేపల్లి ఎస్ వికేఎం పాఠశాలలో రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ పోటీలు జరగనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎస్. చలపతిరాజు మంగళవారం తెలిపారు. నవంబరు 19 నుంచి 20వ తేదీ వరకు అన్నపురెడ్డిపల్లిలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్పైర్, ఇన్స్పైర్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు మాత్రమే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు జనవరి 3వ తేదీన కొత్తగూడెంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో వర్క్ షాప్ , రాష్ట్రస్థాయి పోటీలపై అవగాహన కలింగచనున్నట్లు వారు తెలిపారు. రాష స్థాయి ఇన్స్పైర్ మనాక్ పోటీలకు ఎంపికైన వారు తమ వెంట పూర్తి స్థాయి ప్రాజెక్టు రిపోర్డు (ఎంఎస్ వర్డ్)ను పెన్ డ్రైవ్ తో పాటు మూడు అబ్ స్ట్రాట్ కాపీలు, ఒక బోనఫైడ్ సర్టిఫికెట్స్, రెండు ఫొటోలు తీసుకురావాలని కోరారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వారి పేర్లు. ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, భద్రాద్రి సైన్స్ గ్రూపుల్లో (వాట్సప్) పెట్టాలని వివరాల కోసం సెల్ నెం: 9247296012, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజును సంప్రదించగలరని తెలిపారు.

# పదవి విరమణ పొందిన యాళ్ల పుల్లయ్యకు ఘనం సన్మానం

**హాజరైన ఐఎన్ టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) -** సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తూ 37 సం:రాలు సుదీర్ఘంగా సింగరేణి సంస్థలో పని చేసి మంగళవారం రోజున పదవి విరమణ పొందిన యాళ్ల పుల్లయ్య కు ఏరియా వర్క్ షాప్ నందు వర్క్ షాప్ హెచ్.ఓ.డి, టి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వర్క్ షాప్ ఇంజనీర్స్ టి.అనిల్, ఏ.ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ,లు పాల్గొని మాట్లాడారు. పుల్లయ్య ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో 33 కెవి లైన్ టవర్స్ ఎక్కి పనిచేయడంలో దిట్ట అని , ట్రాన్స్ఫార్మర్స్, పి.టిలు,సీ,టీలు, పాత వాటి ప్లేస్ లో కొత్తవి ఏర్పాటు చేయడంలో వారి నైపుణ్యం, కనుపరుస్తూ శ్రద్ధవహించి, ప్రొడక్షన్ ప్రోడక్టివిటీ లో సహాయ సహకారలు అంది ఇవ్వడంలో వారు సిద్ధహస్తులని కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యలతో, కుటుంబ సభ్యులతో సుఖంగా ఉండాలని ఈ సందర్బంగా కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్, వై రవి, బి.వెంకట్రాం, యు.రమేష్ బాబు, నాగ మోహన్, భానుచందర్, కృష్ణ,యాకుబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ జాన్ కెనడి, ఎం అశోక్, సంఘువిర. ఐమంత్స్, కాసర్ల మోహన్, మహేష్, చందులాల్, బి.గోపాల్, చంద్రశేఖర్, జయరాజ్, అధర్, గుమ్మడి మురళి, బాబు దిన్, ప్రభాకర్, రాజేందర్, గౌరీ వరప్రసాద్, తిరుపతి, ఎండి రహీం, రామాచారి (శ్రీనివాస్) కరుణాకర్, కిరణ్ కుమార్, కొప్పుల కుమార్, ఖాజా పాషా, శాంతి కుమార్, నరేష్, రమేష్, బెల్లంకొండ, నరసింహారావు, తహెర్ అలీ బేగ్, పవన్ కుమార్, కృష్ణ, శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, జివిఎల్, డి సమ్మయ్య, పులి కుమార్ స్వామి, వెంకటస్వామి, రాజ్ కుమార్, ఎస్ మహేశ్వర రావు, గోగ్గిళ్ళ శ్రీనివాస్, సుందర్ రాజ్, పద్మావతి, వాసంతిక, ఉమా స్పందన, సంధ్యారాణి, మునవర్, సిరాజ్, అఖిల్, శ్రీనివాస్, ఉమా, శ్రీకాంత్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# నిరోజ్‌ను పరామర్శించిన దొండపాటి శ్రీనివాసరావు



జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) - మండల వెంగన్నపాలెం గ్రామ పంచాయతీకి చెందిన వల్లోజి నిరోజ్ కు గత కొన్నిరోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరిగి కొత్తగూడెంలోని ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. నీరోజ్ గాయపడిన సమాచారం తెలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు) హాస్పటల్ కు వెళ్లి నీరోజ్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను వాకబు చేసారు. నీరోజ్ గాయం నుండి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ధారావతు రాంబాబు, నర్వనేని పుల్లారావు, మాడుగుల నాగరాజు, వల్లోజి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తాం...

### టూ టౌన్ సిఐ రమేష్ కుమార్



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** క్షణికానందంకోసం నిబంధనలు ఉల్లంఘించినా, తప్పులు చేసినా, ప్రమాదాల బారినపడిన, మీ..అజాగ్రత్త వల్ల మరొకరు ప్రమాదానికి గురైనా... మీ..కుటుంబం మొత్తానికి నూతన సంవత్సరం ఓ..చేదుజ్ఞాపకంగా మిగిలిపోతుందని టూ టౌన్ సిఐ రమేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని మద్యం తాగి వాహనాలతో రోడ్ల మీదికి ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని, అర్ధరాత్రి ఆరుబయట వేడుకలకు అనుమతులు లేవన్నారు.సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ , సెక్షన్ 144 సిఆర్ పిసి అమలులో ఉందని, బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు, అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధమన్నారు.ఆరుబయట ప్రదేశాలలో డిజేలు, ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంలను వినియోగించవద్దని, గుంపులు, గుంపులుగా చేరి రోడ్లపై కేకలు వేస్తూ అల్లరి చేయడం, కేకలు పెడుతూ వాహనాలపై తిరగడం జిల్లాలో పూర్తిగా నిషేదమన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోనూ గస్తీ ముమ్మరంగా ఉంటుందని, అనవసరంగా నూతన సంవత్సర వేళ కొత్త చిక్కులు కొని తెచ్చుకోవద్దని సూచించారు.అల్లర్లకు పాల్పడితే అస్సలు ఉపేక్షించమని, చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. టూ టౌన్ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# జన్మదిన వేడుకలలో పాల్గొన్న వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామిశెట్టి నాగేశ్వరావు మనుమరాలు మైత్రేయి మొదటి పుట్టినరోజు వేడుకలు స్థానిక ఏవిఆర్ ఫంక్షన్ హాల్ కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. చిన్నారి చేత కేక్ కట్ చేయించి ఆశీర్వదించారు. ఈ వేడుకలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,కొత్తగూడెం జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడపాటి శ్రీనివాసరావు (వాసు), ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, నర్వినేని పుల్లారావు,యల్లంకి పుల్లయ్య,సాయిల కృష్ణయ్య, యల్లంకి చిన్న నాగేశ్వరావు,నున్న రంగారావు, మాచినేని సత్యం, చౌడం నరసింహారావు, కొదమూరి కోటేశ్వరరావు, మోదుగు రామకృష్ణ, దుద్దుకూరి నరసింహారావు, రాంబాబు,భూపతిరావు, పుప్పాల నరసింహారావు, కోట కుమార్ బాబు, డాక్టర్ నాగేశ్వరరావు, భోగ లక్ష్మి, అనగంటి లక్ష్మి, ప్రియాంక, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ చేసిన డీఎస్పీ అబ్దుల్ రెహమాన్






**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ వార్షిక తనిఖీ చేశారు.జూలూరుపాడు పోలీస్ స్టేషన్ 2024 సంవత్సరంలో నమోదైన కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.నమోదైన కేసులపై దర్యాప్తును వేగవంతం చేయాలని, ముద్దాయిలకు శిక్షపడేలా కోర్ట్ పోలీస్ సిబ్బంది విధులను నిర్వహించాలని సూచించారు.పోలీస్ సిబ్బందికి పరేడ్ తీసుకొని,స్టేషన్ సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి,ఎస్సై బాధావత్ రవి,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్ క్యాలెండర్ల ఉచిత పంపిణీ అభినందనీయం

### ఏ.ఐ.ఎల్.యు. కృషిని ప్రశంసించిన జిల్లా జడ్జి.




**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రతి ఏడాది ప్రచురిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన ఆరు పేజీల 2025 సంవత్సరపు క్యాలెండర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు తమ పని ప్రణాళికను సిద్ధం చేసుకోవడంలో ఏ.ఐ.ఎల్.యు. క్యాలెండర్ ఉపయోగ పడుతుందని, వాల్ క్యాలెండర్లు ముద్రించి, న్యాయవాదులకు ఉచితంగా పంపిణీ చేయటం అభినందనీయమని ఏ.ఐ.ఎల్.యు. కృషిని ప్రశంసించారు. ఈ వాల్ క్యాలెండర్ లో కోర్టు పనిదినాల వివరాలతో పాటు, తెలుగు తిథులు, ఇతర పండగల వివరాలతో, కుటుంబం మొత్తానికి పనికి వచ్చే విధంగా ఉన్నదన్నారు.తొలుత ఏ.ఐ.ఎల్.యు. కోర్టు కమిటీ అధ్యక్షులు కె. పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా జడ్జి ప్రసంగించారు. తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు, ఏ.ఐ.ఎల్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ వికేంద్రీకరణకు ఏ.ఐ.ఎల్.యు. కట్టుబడి ఉందని, కక్షిదారుల చెంతకు కోర్టులను తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సమావేశంలో న్యాయమూర్తులు బి. రామారావు, ఏ.సుచరిత, బార్ అధ్యక్షుడు ఎల్.సత్యనారాయణ పాల్గొనగా, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ స్వాగతం పలికారు.అనంతరం వాల్ క్యాలెండర్ ను జిల్లా జడ్జి అవిష్కరించగా, ప్యాకెట్ క్యాలెండర్ ను కొల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎల్.యు. జిల్లా బాధ్యులు జె.శివరాం ప్రసాద్, పి. కిషన్ రావు, రావిలాల రామారావు, జి.కె. అన్నపూర్ణ, జి. సునంద, అరికాల రవి కుమార్, ఉప్పు అరుణ్, తెల్లబోయిన రమేష్, పిట్టల రామారావు, శ్రీరాముల రవి, బార్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు తోట మల్లేశ్వర్ రావు, ఎస్.ప్రవీణ్ కుమార్, దూదిపాల రవి కుమార్, సాదిక్ పాషా, నల్లమల ప్రతిభ, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పి.వి.డి. లక్ష్మి, లావణ్య, విశ్వ శాంతి సీనియర్ న్యాయవాదులు ఉదయ భాస్కర్ రావు, వై. బాబురావు, వి.వి.సుధాకర్ రావు, వి. నాగిరెడ్డి, ఆర్. విజయ్ కుమార్, పి.గణేష్ బాబు, ఏ. రాం ప్రసాద్, జి. రామచంద్రా రెడ్డి, జె. పద్మనాభ రావు, వెల్లంకి వెంకటేశ్వర రావు, భాగం మాధవ రావు, డి. రమేష్, ఎస్. విజయ భాస్కర్ రెడ్డి, ఎల్.వి. దుర్గ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ కాలేజీ నాయకులు సుభద్ర అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ నాయకులు సుభద్ర జండా ఆవిష్కరణ చేయగా, టి. మనోజ్ కుమార్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేశారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లడుతూ విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని అన్నారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే నినాదంతో ఉన్న జెండాను ఆవిష్కరించారు. 1970 డిసెంబర్ 30వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయనం– పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలు గడుస్తుందనీ, అప్పటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రియ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. మా దేహాలు ముక్కలైన కానీ, ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో , ముందుకు పోతుందని తెలిపారు.విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు,నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగుచేయలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ జూనియర్ కాలేజీ నాయకులు సాయి, శ్రావణ్, మహీందర్, సాయి కుమార్, సమీర్, భవాని, జలజ, శశిరేఖ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 01 జనవరి 2025

# వేరువేరు ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాలు

**– ముగ్గురు తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలంలో వేరువేరు ప్రదేశాల్లో జరిగిన మూడు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులకు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా ఒక వ్యక్తి స్వల్ప గాయాలయ్యాయి. రెండు బైక్లు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. లారీ సైకిల్ పై వెళుతున్న వ్యక్తిని ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. టిప్పర్ లారీ ట్రాక్టర్ ని ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే మంగళవారం సాయంత్రం పొలం కూలి పనులు చేసుకుని సైకిల్పై ఇంటికి తిరిగి వస్తున్న టేకులపల్లి గ్రామానికి చెందిన నల్లబోతుల శీను ని టేకులపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై ఖమ్మం వైపు వెళుతున్న లారీ ఎదురుగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గంగదేవి పాడు గ్రామానికి చెందిన బత్తిన వెంకటేశ్వర్లు, జడల శ్రీను పెనుబల్లి నుండి గంగదేవిపాడు గ్రామానికి బైక్ పై వెళుతుండగా తాళ్లపెంట గ్రామానికి చెందిన మీడియం అశోక్ తాళ్లపెంట నుండి వియ్యం బంజర్ వస్తుండగా గంగదేవి పాడు రోడ్డులో ఎదురుగా రెండు బైకులు ఢీకొనడంతో మీడియం అశోక్ కి, జడల కిరణ్ కి తీవ్ర గాయాలు కాగా బత్తిన వెంకటేశ్వర్లు కి స్వల్ప గాయాలు అయ్యాయి. బయ్యనగూడెం గ్రామం వద్ద రోడ్డుపై పడిపోయిన ధాన్యం బస్తాలను ట్రాక్టర్ పై లోడ్ చేస్తుండగా తిరువూరు వైపు వెళుతున్న టిప్పర్ ఢీకొట్టడంతో కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. టేకులపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో



గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ లో, గంగదేవి పాడు రోడ్డులో జరిగిన ప్రమాదంలో గాయబడిన వారిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మీడియం అశోక్ పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వియ్యం బంజర పోలీసులు రోడ్డు ప్రమాదన ఘటనలు పరిశీలించి విచారణ చేపట్టారు.

# టెంట్ హౌస్‌లో భారీ అగ్నిప్రమాదం





**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం పట్టణ ముస్తాఫానగర్ లోని రాజరాజేశ్వరి టెంట్ హౌస్ లో సోమవారం అర్ధరాత్రి జరిగిన భారీ అగ్ని ప్రమాదం సంభవించింది ఈ అగ్ని ప్రమాదంలో భారీ ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. టెంట్ హౌస్ లోని విలువైన సామాగ్రంతా మంటల్లో కాలిపోయాయి. దీంతో దాదాపు కోటి రూపాయల వరకు ఆస్థి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. సోమవారం అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. చుట్టుపక్కల వారు అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందించడంతో స్థానిక అగ్రి మాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, మంగళవారం ఉదయం 11 గంటల కల్లా మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మూడు ఫైర్ వాహనాలు రంగంలోకి దిగడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఖమ్మం నుంచి బోనకల్ వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఈ టెంట్ హౌస్ ఉంది. టెంట్ హౌస్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నామని ఫైర్ సిబ్బంది.తెలిపారు.భారీ ప్రమాదం తప్పింది.అయితే ఈ ఘటన ఎలా జరిగిందనేది స్పష్టంగా తెలియకపోయినప్పటికీ పక్కనే మద్యందుకాణం ఉంది. బహుశా మద్యం తాగడానికి వచ్చిన వారు ఎవరైనా సిగరేట్ తాగి పడేయడంవల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. వ్యక్తిగత కారణాలేమైనా ఉన్నాయన్నకోణంలో కూడా దర్యాప్తు జరుగుతోంది. ప్రమాదం జరిగిన సందర్భంలో టెంట్ హౌస్లో రెండుసిలెండర్లు ఉన్నాయి. అదృష్టవశాత్తూ అవి ఖాళీగా ఉండడంతో పెద్ద ప్రమాదంతప్పిందంటున్నారు. దీనికి తోడు మంటలు పక్కనే ఉన్న బిల్డింగులకు కూడా పాక్షికంగా అంటుకోవడంతో ఫైర్ సిబ్బంది మంటలు పక్క ఇళ్లకు పాకకుండా చర్యలు తీసుకున్నారు. మూ డు ఫైర్ నివారణ వాహనాలను తెప్పించి, తెల్లారికల్లా అదుపులోకి తీసుకుని రావడంతో పెద్ద ప్రమాదం తప్పిందం టున్నారు. ఈ విషయమై ఎంతో అప్ర మత్తంగా ఉండి మంటలను అదుపులోకి తీసుకొచ్చామని జిల్లా ఫైర్ ఆఫీసర్ అజయ్ కుమార్ తెలిపారు. ఒంటి గంటప్రాంతంలో ప్రమాదం జరగడం వల్ల చుట్టుపక్కల ఇళ్లల్లో పడుకుని నిద్రమత్తులో ఉండడం తోపాటు సిలెండర్లు ఉండడం వల్ల సకాలంలో స్పందించి, చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు.బహుశా కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానిస్తున్నామని అన్నారు.

# శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ లో ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్**

2025 సంవత్సరానికి స్వాగం పలుకుతూ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్కూలు కరస్పాండెంట్ బి. అంజన బాబు పాల్గొని విద్యార్థులందరూ విద్యపై దృష్టి సారించాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని నూతన సంవత్సరంలో ఆరోగ్యంగా అందరూ ఉండాలని, అందరికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమం లో స్కూలు డైరెక్టర్ చందు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# కొత్త ఉత్సాహం కొనసాగాలి

**-రఘునాథపాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్**

**-భూక్యా చిన్నయ్య నాయక్**

**డిసెంబర్ 31 రఘునాథ పాలెం :సూర్య మేజర్ న్యూస్:**



కొత్త ఏడాది... కొత్త ఆశలు.... కొత్త కోరికలు.... కొత్త లక్ష్యాలు.... కొత్త ఆశయాలు.... కొత్త నిర్ణయాలు.... కొత్త ఉత్సాహంతో కలకాలం ఉండాలని కోరుకుంటున్నట్లు రఘునాథపాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్ పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటింటా ఆనందాలు ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# ఖమ్మం జిల్లా ప్రజలకు శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**–జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ శ్రేయోభిలా షులకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సర కాలం పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషితో దిగ్విజయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి, ప్రభుత్వం ప్రజాపరిపాలన సాగుతోందనీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి పనులతో పాటు రైతు సంక్షేమం తో సుపరిపాలన అందిస్తున్న శుభ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, 2025 సంవత్సం కాలం ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నాను అని ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు నూతన సంవ్సతర శుభాకాంక్షులు - మాజీ ఎంపి నామ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళ వారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలతో రాష్ట్ర ప్రజలు తమ లక్ష్యాలను సాధించుకోవాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ నూతన ప్రణాళికలు రూపొందించుకుని విజయమార్గంలో పయనించాలని ఆయన పేర్కొన్నారు. 2025 సంవత్సరం తెలంగాణ ప్రజలందరికి శుభాలు, సంతోషాలు నింపే సంవత్సరం కావాలని నామ ఆకాంక్షించారు.